19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 28 అక్టోబరు 2025 | పేజీలు 8

# ముంచుకొస్తున్న 'మొంథా'

- ప్రకాశం జిల్లాపై తుపాను తీవ్ర ప్రభావ హెచ్చరికలు
- సముద్ర తీరంలో ఎగిసి పడుతున్న అలలు
- నేడు, రేపు భారీ వర్షాలు, గాలులు వీచే అవకాశం
- జిల్లా కలెక్టర్ రాజాబాబు నేతృత్వంలో అధికార యంత్రాంగం అప్రమత్తం
- తీరంలో పోలీసులు గస్తీ, ముంపు ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- తుపానును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంసిద్ధం
- గ్రామస్థాయి నుంచి అధికార సిబ్బంది కేటాయింపు
- మీడియాతో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు


ఒంగోలు, మేజర్‌న్యూస్: 'మొంథా' తుఫాన్ ముంచుకొస్తుంది. ప్రకాశం జిల్లాపై తీవ్ర ప్రభావం చూపుతుందని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రకాశం జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం అయ్యింది. రానున్న 24 గంటల్లో భారీ వర్షాలతో పాటు గాలులు వీచే అవకాశం ఉంది. ఇప్పటికే తీరంలో సముద్రం



అల్లకల్లోలం అవుతోంది. అలలు ఎగిసిపడుతున్నాయి. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో జిల్లా అధికార యంత్రాం గం అప్రమత్తం అయ్యింది. 'మొంథా' తుపాను ముప్పును ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం ముందస్తు ఏర్పాట్లతో పూర్తి సన్నద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. మొంథా తుపాను నేపథ్యంలో సోమవారం ప్రకాశం భవనంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసుతో కలిసి ప్రత్యేకంగా ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మొంథా తుపాను ముప్పును ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం చేపడుతున్న ముందస్తు ఏర్పాట్లు, తీసుకుంటున్న చర్యలపై వివరిస్తూ, రాత్రి నుంచి జిల్లాలో హెచ్చరికలు చేసిన నేపథ్యంలో తుపాను ముప్పును



ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సర్వ సన్నద్ధంగా ఉందన్నారు. ఈ రోజు మధ్యాహ్నం నుండి చిన్న చిరుజల్లు మొదలైందని, రాత్రికి ఉధృతి అయ్యే అవకాశం ఉందని వాతావారణ శాఖ హెచ్చరిం చడం జరిగిం దన్నారు. తుఫాన్ ప్రభావం ఏమిలేదని అనుకోకుండా ప్రజలు బయటకు రావద్దని, రాత్రి నుంచి రేపు, ఎల్లుండి 27, 28 తేదీల్లో ఉండే అవకాశం ఉందని, అతి భారీ వర్షాలు, బలమైన గాలులు సంభ వించే అవకాశమున్నందున, ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు రావద్దని



మొంథా తుపాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ

మిగతా 6లో

## తుపానుపై అనుక్షణం అప్రమత్తంగా ఉందాం

**ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి**

**అత్యవసర సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి**

సూర్యప్రతినిధి, బాపట్ల

మొంథా తుపాను ప్రభావం దాటికి ప్రాణనష్టం జరగకుండా, ఆస్తి నష్టం తగ్గించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి మంత్రి, సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. తుపాను ప్రభావంపై జిల్లా అధికారులతో కమాండ్ కంట్రోల్ రూంలో సోమవారం ఆయన అత్యవసర సమావేశం నిర్వహిం చారు. తుపాను విపత్తుని ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని మంత్రి చెప్పారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసముండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ముఖ్యంగా గర్భిణులపై ప్రత్యేక దృష్టి సారించి యుద్ధ ప్రాతిపదికన తరలించాలన్నారు. తుపాను తగ్గేవరకు మత్స్యకారులను సముద్రంలోకి

మిగతా 6లో

## నేడు, రేపు అప్రమత్తంగా ఉండాలి

**భారీ వర్షాల నుంచి ప్రజలను కాపాడాలి**

**ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి**

**ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి**

**కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: 'మొంథా' తుపాన్ ముప్పు నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రాణ, ఆస్తి కష్టాలు కలుగకుండా తగు ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం ఉదయం అమరావతి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అన్నీ జిల్లాల కలెక్టర్లతో

మిగతా 6లో





8 లో...

## పదవికి వన్నె తెస్తా..

**రైతుల సంక్షేమానికి నిర్విరామంగా శ్రమిస్తా**

**పొగాకు పంట గిట్టుబాటు ధర కల్పనకు కృషి**

**రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య ఛైర్మన్‌గా మండవ జయంత్‌బాబు పదవీ బాధ్యతలు స్వీకరణ**

## లోతట్టు ప్రాంతాల్లో ఎవర్నీ ఉంచొద్దు

**కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఆదేశాలు**

సూర్యప్రతినిధి, బాపట్ల

మొంథా తుపాను ప్రభావం ధాటికి లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేలా యుద్ధ ప్రాతిపదికన పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి జిల్లా అధికారులకు సోమవారం వీక్షణ సమావేశం ద్వారా పలు సూచనలు చేశారు. ప్రాణ నష్టం ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థిరమైన నిబంధనలు అనుసరించి కేంద్రాలు నడపాలన్నారు. ఐదు నియోజకవర్గాలలోని 944 నివాస ప్రాంతాలలో లోతట్టు ప్రాంతాలను గుర్తించి వారికి ప్రభుత్వ పాఠశాలలను పునరావాస కేంద్రాలుగా ఏర్పాటు చేయాలన్నారు. లోతట్టు

మిగతా 6లో



## నగరంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జనార్ధన్

**అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**మూడు పునరావాస కేంద్రాలు ఏర్పాటు, అందుబాటులో మరో మూడు కేంద్రాలు**



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో ఒంగోలు నగరంలో అధికార యంత్రాంగం అప్రమత్తం అయ్యింది. స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సోమవారం నగరంలో పర్యటించి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. ఎప్పుడు ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా ఎదుర్కునేందుకు సిద్ధంగా ఉండాలని

మిగతా 6లో

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మున్సిపల్ కమిషనర్



కనిగిరి, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ కారణంగా అధికంగా వర్షాలు, గాలులు వీచే అవకాశం ఉన్న తరుణంలో కనిగిరి పట్టణంలో ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర సన్నాహాక చర్యలు చేపట్టామని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని కొత్తూరు, పామూరు బస్టాండ్, గార్లపేట రోడ్డు, శివ నగర్ కాలనీ, ఓల్డ్ ఏజ్ హెూమ్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాతావరణశాఖ వారి సూచనల మేరకు జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశాలనుసారం కనిగిరి మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సూచనలను అనుసరించి ప్రత్యేక సిబ్బందిని విధులలో కేటాయించామని పట్టణ ప్రజలు ఎటువంటి అత్యవసర పరిస్థితులలోనైన పురపాలక సంఘ కార్యాలయం నందు, ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మొంథా తుఫాన్ ముందస్తు నివారణ చర్యలు, అత్యవసర సహాయక చర్యలు చేపట్టుటకు మునిసిపల్ సిబ్బంది నెంబర్లను సంప్రదించాలన్నారు. జూనియర్ అసిస్టెంట్ 9700 727807, హెల్త్ అసిస్టెంట్ 789311 4370 పట్టణ ప్రజలు అత్యవసర సహాయక చర్యల కొరకు వినియోగించుకోవాలన్నారు. కనిగిరి పురప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప గృహాలను విడిచి బయటకు రాకూడదని కమీషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## తనుశ్రీ పుట్టినరోజు సందర్భంగా స్వాములకు సద్ది

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మాల ధరించిన స్వాములకు సద్ది ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉంది అని టిడిపి నాయకులు కేసన రామకృష్ణ గౌడ్ అన్నారు. మండలంలోని గూడవల్లి గ్రామంలో టిడిపి నాయకులు వీరంకి వెంకట శివ ఆధ్వర్యంలో మాతృశ్రీ సూరమ్మ తల్లి శివకేశివాలయాల వద్ద మాల ధరించిన స్వాములకు సద్ది కార్యక్రమం జరుగుతుంది. సద్ది కార్యక్రమంలో భాగంగా ఆరవ రోజు సోమవారం కేసన రామకృష్ణ గౌడ్ , కుమార్తె తనుశ్రీ పుట్టినరోజు సందర్భంగా 170 మంది స్వాములకు చద్ది ఏర్పాటు చేశారు. నడింపల్లి ప్రసాద్ గురుస్వామి చేత వైభవితంగా పూజా కార్యక్రమం నిర్వహించి స్వాములకు సర్ది ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాయన కృష్ణారావు మాస్టర్, పాగోలు కోటేశ్వరావు, వీరంకి సాంబశివరావు, రాయన రాంబాబు, దాసరి వెంకటరత్నం, సూరగాని అంకరాజు స్వాములు పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ చేసిన దుర్గాప్రసాద్



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: ముంచుకొస్తున్న తుఫాన్ కారణం గాలోతట్టు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆరంబాక గ్రామపంచాయతీ కామినేని వారి పాలెం గ్రామానికి చెందిన మూడు కుటుంబాలను పునరావాస కేంద్రానికి అధికారులు తరలించారు. సోమవారం స్థానిక టిడిపి నాయకులు యూనిట్ ఇంచార్జ్ ఈ ఊరి దుర్గాప్రసాద్ భోజనము, నిత్యవసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. అధికారులు వారికి కావలసిన సదుపాయాలు సమకూరుస్తున్నారు.



## 17 పునరావాస కేంద్రాలు ఏర్పాటు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: మెంతా తుపాను ను ఎదుర్కొనేందుకు లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు ప్రజలను తరలించేందుకు 17 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆర్ డి ఓ గ్లోరియా అన్నారు. మెంతా తుపాను పరిస్థితులను తెలుసుకొనేందుకు కర్లపాలెం రెవెన్యూ కార్యాలయంకు విచ్చేసి తుపాను సన్నద్ధత గురించి తహశీల్దార్ షాకిర్ పాషాను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్లోరియా మాట్లాడుతూ వృద్ధులు,గర్భిణులు, బాలింతలను గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో 15 సచివాలయాల్లో 17 పునరావస కేంద్రాలను ఏర్పాటు చేశామని లోతట్టు ప్రాంతాలు వారు పక్కా గృహము లేని వారు అందులో చేరాలని తెలిపారు.అక్కడ త్రాగునీటి సౌకర్యం కూడా ఆటంకం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె తెలిపారు.తుఫాను ప్రభావం వల్ల ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు జనరేటర్లు, ప్రోక్లైన్లతోపాటు సిబ్బందిని సంసిద్ధంగా ఉంచినట్లు ఆర్డీవో తెలిపారు. ఆమె వెంట తహసిల్దార్ షాకీర్ పాష, ఎస్సై రవీంద్ర తదితర అధికారులు ఉన్నారు.



## పునరావాస కేంద్రంగా యాజలి హైస్కూల్

కర్లపాలెం, మేజర్‌న్యూస్: లోతట్టు ప్రాంతాల ప్రజల కోసం యాజలి హైస్కూల్ ను సిద్ధం చేశామని ప్రధానోపాధ్యాయులు సుగుణమణి తెలిపారు.మంతా తుఫాన్ తీవ్రత దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పునరావాస కేంద్రమునకు అవసరమైన 4 గదులు, 2 హాల్స్ ను ఏర్పాటు చేసినట్లు సుగుణమణి తెలియజేశారు. ఈ తుఫాన్ బాధితుల పునరావాస కేంద్రం ఏర్పాటుకు పాఠశాల సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది సహకారాలు అందించారని తెలిపారు

## మొంథా తుఫాన్‌తో అప్రమత్తంగా ఉండాలి: ఎంపిడివో



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: తుఫాన్ ప్రభావం దృష్ట్యా పుల్లల చెరువు మండలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో సంజీవరావు సూచిం చారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ప్రజలతో సమన్వయం చేసుకుని అవసరమైన సన్నద్ధత చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.మండల పరిధిలో పాత, బలహీనమైన ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలను గుర్తించి అవసరమైతే సురక్షిత ఇంటిలోకి, ప్రభుత్వ భవనాలలోకి తరలించాలన్నారు. పశువులను సురక్షిత ప్రదేశాల్లో ఉంచి, ఆర్.ఎస్.కె కేంద్రాల్లో గడ్డి, మేత అందుబాటులో ఉంచాలని పశుసంవర్ధక సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. గర్భిణీలు, వృద్ధులు, వికలాంగులపై ఎ.ఎన్.ఎంలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తుఫాన్ రోజుల్లో విద్యుత్ అంతరాయం తలెత్తే అవకాశం ఉండటంతో ప్రజలు మొబైల్ ఫోన్లు, పవర్ బ్యాంకులు, టార్చ్ లైట్లు ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు.ప్రజలు ప్రభుత్వ సూచనలను పాటించి, అప్రమత్తంగా ఉండడం ద్వారా ఎలాంటి ప్రమాదాలనైన నివారించవచ్చని ఎంపీడీవో సంజీవరావు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మూడు రోజులపాటు ఎంపీడీవో కార్యాలయం కాల్ సెంటర్‌గా ఉంటుందని తెలిపారు.

## నీలకంఠేశ్వర స్వామి ఆలయానికి విరాళాలు





తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తర్లుపాడులో వెలసిన శ్రీ గంగాభవాని పార్వతీ సమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి పలువురు దాతలు పెద్ద మొత్తంలో విరాళాలు అందించారు. ఈ విరాళాలతో ఆల యానికి సంబంధించిన ముఖ్యమైన పనులను పూర్తి చేసినట్టు ఆలయ ధర్మకర్త నేరెళ్ల కార్తీక్ తెలిపారు. దాతలకు దేవస్థానం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్య విరాళాలు, దాతల సహకారం తో గర్భగుడి తలుపులు రూ.45వేలు, తర్లుపాడు వాస్తవ్యులు వాడేల కృష్ణ ప్రసాద్ శర్మ, సొసైటీ బ్యాంక్ మేనేజర్, స్వామివార్ల పీఠం రూ.30 వేలుతో మార్కాపురం వాస్తవ్యులు రామడగు సుబ్బారావు, స్వామి వారికి ఇత్తడి ముఖకవచం రూ.30వేలుతో హైదరాబాద్ వారు పోలేపల్లి వెంకట శ్రీధర్ బాబు(నారాయణ కుమారుడు), ఆలయ ధర్మకర్త నేరెళ్ల కార్తీక్‌కు అందజేశారు. నేరెళ్ల కార్తీక్ మాట్లాడుతూ దేవాలయ పనులకు చేయూత నందించిన దాతల ఉదారత అభినందనీ యమన్నారు. దాతలందరికీ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ విరాళాలు ఆలయ అభివృద్ధికి, నిత్యకైంకర్యాల నిర్వహణకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.

## తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన దెబ్బతిన్న మొక్కజొన్న పైన చూపిస్తున్న రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మొంథా తుఫాన్ ప్రభావంవలన నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య డిమాండ్ చేశారు. రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘంఆధ్వర్యంలోమండల కేంద్రమైన తర్లుపాడు, మండలంలోని పలు గ్రామాలలోని పంటపొలాలను పరిశీలించారు. మండలం లోపత్తి, మొక్కజొన్న పంటలు అధికంగా దెబ్బ తిన్నాయని, ఆ రైతులకు ప్రభుత్వం ఎకరాకు 50వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, తుఫాన్‌కు నష్టపోయిన పంటలను వ్యవసాయ అధికారుల ద్వారా వెంటనే సర్వే చేయించి వారి కి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ బృందంలో రైతు సంఘం నాయకులు యేరువ పాపిరెడ్డి, కోలగట్ల సత్యనారాయణ రెడ్డి, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం బృందం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కపాల భైరవ విశేష అలంకారంలో మార్కండేశ్వర స్వామి



మార్కాపురం, మేజర్‌న్యూస్: శ్రీ శ్రీ జగదాంబ సమేత మార్కండేయ స్వామి వారి దేవస్థానంలో కార్తీకమాసం మొదటి సోమవారంని పురస్కరించుకొని కపాల భైరవ విశేష అలంకారంలో మార్కండేశ్వర స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు.



## డమరుకంకు పదివేలు సాయం

కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం పంచాయతీ నక్కలవారిపాలెం గ్రామ దేవత తాడిచెట్టు పోలేరమ్మ తల్లి గుడికి డమరుకం కొనుగోలుకు 10 వేలు రూపాయిలను మోహిద్దీన్ బేగ్ వారి తండ్రి అతావుల్లా జ్ఞాపకార్థం మండల ఉపాధ్యక్షులు పందరబోయిన సుబ్బారావు,గ్రామస్తులకు అందజేశారు.డమరుకం కొనుగోలు టకు 10 వేలు ఇచ్చిన మోహిద్దీన్ బేగ్ కు అమ్మ వారి ఆశీస్సులు కలగాలని సుబ్బారావు అమ్మవారిని ప్రార్థించారు. కార్యక్రమంలో దమ్మన్నవారిపాలెం గ్రామ మాజీ సర్పంచ్ కాసాని వరప్రసాద్,కర్లపాలెం మాజీ ఉప సర్పంచ్ అజీముఖాన్,మిద్దిబోయిన సాంబశివరావు, సుధాకర్, పందరబోయిన సురేష్,శ్రీనివాసరావు, జగన్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి వారి ఆలయంలో నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహెూత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ తరపున పాతాళ నాగేశ్వర స్వామి కమిటీ సభ్యునిగా రాచర్ల కాసులు ప్రమాణ స్వీకారం చేశారు. గిద్దలూరు బిజెపి నాయకులు పిడతల రమేష్ రెడ్డి, దూదేకుల బాదుల్లా, కొప్పుల నరసింహులు, యోగ టీచర్ నారాయణరెడ్డి, రాచర్ల కాసులుకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.




## రక్షిత భవనంలోకి ప్రజలు తరలింపు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: తుఫాన్ ప్రభావంతో మండలంలోని కొత్తపాలెంలో లోతట్టు ప్రాంతాలలో ఉన్న 30 ఎస్టి కుటుంబాల వారిని సోమవారం ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి తుఫాన్ రక్షత భవనంలోకి తరలించారు. ఆమె వెంట స్పెషల్ ఆఫీసర్ సుక్కా విజయరాజు, ఎస్సై బత్తుల బాబురావు, కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు సిబ్బంది ఉన్నారు.

# పీవీ పాలెం మండలంలోని పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఆర్డిఓ, తాసిల్దార్, ఎంపీడీవో



పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యం లో గ్రామ సచివాలయాల్లో ముందస్తు ఏర్పాట్లు ఆర్డీవో గ్లోరియా పరిశీలించారు. సోమవారం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు ఆర్డిఓ గ్లోరియా పిట్టల వాని పాలెం మండలం చందోలు గ్రామం నీలి బంగారయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావస కేంద్రాలను ఆర్డిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నియోజకవర్గంలోని బాపట్ల కర్లపాలెం పిట్టలవానిపాలెం మూడు మండలాల్లో గ్రామ సచివాలయాల పరిధిలో తుఫాను ఎదుర్కొనేందుకు సామాగ్రి, సిబ్బంది అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించడం జరిగిందన్నారు. అనుకోని సంఘటనలో విద్యుత్ స్తంభాలు, చెట్లు పడిపోవటం, వంటి చర్యలను ఎదుర్కొనేందుకు జెసిబి, నూతన విద్యుత్ స్తంభాలు, టార్చ్ లైట్ లు, రైన్ కోట్ లు లైఫ్ జాకెట్స్ అన్ని సిద్ధం చేసి ఉంచడం జరిగిందన్నారు. వృద్ధులు, చిన్నపిల్లలను, గర్భిణీలను, బాలింతలను పునరావస కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా చెరువు గట్టుపై నివాస ముంటున్న ప్రజలను, ఎస్ టి కాలనీ ప్రజలను, పూరి గుడిసెల్లో నివాసముండే వారిని పునరావస కేంద్రాలకు తరలించి వారికి త్రాగునీరు ఆహారం ఔషధాలు అన్ని వస్తువులు కల్పించే విధంగా క్షేత్రస్థాయి అధికారులను నియమించడం జరిగిందన్నారు. మూడు మండలాలలో అన్ని ఏర్పాట్లు చేసుకొని సిద్ధంగా ఉన్నామని గ్లోరియా తెలిపారు. వీరి వెంట తహసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సిహెచ్ శేఖర్, ఆర్ఐ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి సుజాత, హెచ్ఎం బుల్లెమ్మ,వీఆర్వో అరుణ తదితరులు ఉన్నారు.

## రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లను తొలగించిన పినాయుడుపాలెం సచివాలయ సిబ్బంది







పనులను పర్యవేక్షిస్తున్న మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో

చీమకుర్తి, మేజర్‌న్యూస్: తుఫాన్ ప్రభావంతో పి.నాయుడుపాలెం గ్రామపంచాయతీకి వచ్చు దారిలో రోడ్డుకి అడ్డంగా చెట్లు విరిగి పడిపోయినవి, అని సమాచారం అందుకున్న పి నాయుడుపాలెం గ్రామ సచివాలయ సిబ్బంది తక్షణమే స్పందించి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని గ్రామ ప్రజల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రోడ్డుకి అడ్డంగా పడి ఉన్న చెట్లను తక్షణమే తొలగించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చేశారు. సంఘటన జరిగిన రెండు నిమిషాలలో సమాచారాన్ని మండల అధికారులకు తెలియజేయగా మండల స్పెషల్ ఆఫీసర్, మైన్స్ అండ్ జియాలజీ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, ఎంపీడీవో కె.రాఘవేంద్ర తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని పనులను దగ్గర ఉండి పర్యవేక్షించి పని పూర్తయ్యేదాకా వారు పని దగ్గరే ఉండి చెట్లను తొలగించారు. మండల అధికారుల తక్షణ స్పందన పట్ల నాయుడుపాలెం గ్రామప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి పి.శంకర్, గ్రామరెవిన్యూఅధికారి నారపరెడ్డి, సచివాలయ సిబ్బంది గ్రామ నాయకులు కూరాకుల కరుణాకర్ రెడ్డి, ఇస్తర్ల ఏడు కొండలు, చలపతిరెడ్డి, మోహన్ రెడ్డి,సుబ్బారెడ్డి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు. తుఫాను కారణంగా ఎటువంటి పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనుటకు పినాయుడుపాలెం గ్రామ సచివాలయ సిబ్బంది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండడమే కాకుండా తుఫాన్ వల్ల కలుగు నష్టాన్ని తగ్గించుటకు ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి పి శంకర్ తెలిపారు.



## తుఫాను పునరావాస కేంద్రం పరిశీలన

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రమాదకరంగా మారిన మొంథా తుఫాను వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా మండలంలో అవసరమైన ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు డిఎల్‌డిఓ కె.శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన సిఎస్‌పురం ఎస్టీప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి పునరావాస కేంద్రంలో వసతులు, వంట పాత్రలు, ఆహారపదార్థాలు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్టీ ప్రాథమిక పాఠశాల పరిసరాల్లోని ప్రజలను అవసరమైన పక్షంలో పునరావాస కేంద్రంలో ఉంచాలని అదేవిధంగా నిరంతరం పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా పరిసరాలలోని ప్రజలతో మాట్లాడుతూ తుఫాను ప్రభావం తీవ్రంగా ఉంటున్నట్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ డిఓ శ్రీనివాసరెడ్డి, యంపీడిఓ ప్రతాప్ రెడ్డి, ఎంఇఓలు ప్రసాదరావు, కొండారెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం, ఐసిడిఎస్ సిబ్బంది, ఉపాధ్యా యులు, స్థానికులు పాల్గొన్నారు.

## తుఫాన్ పట్ల పునరావాస కేంద్రాలు: తాసిల్దార్



పంగులూరు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాను పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ శ్రీ చరణ్ కోరారు. ప్రజలు అవసరాన్ని బట్టి ఇళ్ల నుండి బయటకు రావాలని, ఈ రెండు రోజులు ఎక్కడికి ప్రయాణించవద్దని సోమవారం ఒక ప్రకటనలో ఆయన కోరారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీచరణ్ మాట్లాడుతూ, మండలంలో ఈపాటికి నాలుగు గ్రామాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని, టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఇచ్చామన్నారు. ముప్పవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావసు కేంద్రంలో ఏడు కుటుంబాలకు చెందిన 20 మంది ఉన్నారని తెలిపారు. చందలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఐదు కుటుంబాలకు చెందిన 25 మంది ఉన్నారని, పంగులూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం లో 12 కుటుంబాలకు చెందిన 30 మంది ఉన్నారని, తూర్పు కొప్పెర పాడు గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఐదు కుటుంబాలకు చెందిన 29 మంది ఉన్నా రని శ్రీచరణ్ తెలిపారు. మండల ప్రజలకు తుఫాన్ కారణంగా ఎలాంటి ఇబ్బంది ఏర్పడిన 900081 1918 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి విషయాన్ని తెలపాలని ఆయన కోరారు. మండల స్థాయి అధికారులు అంతా ప్రజలకు అందుబాటులోనే ఉంటారని, ఏ ఇబ్బంది వచ్చినా ఆదుకునేందుకు సిద్ధంగా ఉంటారని తాసిల్దార్ శ్రీ చరణ్ చెప్పారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి కుమారుడు వివాహ రిసెప్షన్ వేడుకలు వెల్దుర్తి మండల కేంద్రంలో సోమవారం జరిగాయి. వివాహ రిసెప్షన్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి



వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.



## మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

పంగులూరు, మేజర్ న్యూస్: మొంథా తుఫాను పట్ల మండలంలో పలు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పంగులూరు మండల అభివృద్ధి అధికారి కె. స్వరూపరాణి తెలిపారు. తుఫాను కారణంగా మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు పలు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సోమవారం సాయంత్రం ఆమె తెలిపారు. ఇందుకు సంబంధించి మండలంలోని చెరువులు, రోడ్లను పరిశీలించామన్నారు. మండలంలోని కోటపాడు, కొండమూరు, అలవలపాడు, చెరువులతో పాటు, చందలూరు, ఆరికట్ల వారి పాలెం, పంగులూరు ,నూజిల్లపల్లి గ్రామాల పరిధిలోగల రోడ్లను ,కల్వర్టను పరిశీలించినట్లు చెప్పారు. ప్రస్తుతం ఎలాంటి ఇబ్బంది లేదని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కే. సుమంత్ ,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పి ఆర్) హనుమంతరావు, వీఆర్వో చింపారావు, సెక్రటరీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వెల్లలచెరువు అండర్ బ్రిడ్జి సమస్యను తీర్చండి

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని వెల్లలచెరువు గ్రామానికి వెళ్లేందుకు ప్రధాన రహదారికి గ్రామానికి మధ్యలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వర్షాలు కురిసిన సమయంలో అండర్ బ్రిడ్జి సుమారు మూడు నుండి నాలుగు అడుగుల నీరు ప్రవహిస్తున్నడంతో గ్రామంలోకి ప్రజలు వెళ్లాలన్న గ్రామం నుండి పనులపై బయటకు రావాలన్న వెల్లల చెరువు ప్రజల బాధ వర్ణనాతీతంగా ఉంది. ఈవిషయమై గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు ఆలూరి శ్రీనివాసరావు గ్రామస్తులతో కలిసి వెళ్లి రైల్వే అదనపుడి ఆర్ఎం రాకేష్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు అండర్ బ్రిడ్జి వద్ద నీరు నిలబడకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని రానున్న రోజులలో తుఫాను వర్షాల బాధ నుండి నుండి గ్రామాన్ని కాపాడాలని ఆయన విన్నవించారు.

## చీమకుర్తి పోలీస్‌స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం




చీమకుర్తి, మేజర్‌న్యూస్: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా చీమకుర్తి పోలీస్ స్టేషన్ లో సోమవారం విద్యార్థినీ ,విద్యార్థులకు ఓపెన్ హౌస్ ప్రోగ్రాం నిర్వహించడమైనది. పోలీస్ స్టేషన్లో సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణ, రిసెప్షన్ కౌంటర్, లాకప్‌సెల్, చట్టాలు, తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు చీమకుర్తి పోలీస్ స్టేషన్ ఎస్సై యు.వి.కృష్ణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## వాగులు వద్ద జాగ్రత్త చర్యలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు తాళ్లూరు ఎస్ఐ సింగంశెట్టి మల్లికార్జునరావు, సిబ్బంది, తాసిల్దార్ బి.రమణారావు, ఎంపీడీవో పి.అజితతో కలిసి తాళ్లూరు నుండి విఠలాపురం పోవు దోర్నపు వాగు వద్ద ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. రోడ్డుకు రెండు వైపులా తాళ్లు బిగించి పొరపాటున ఎవరైనా జారిపడినా గాని తాళ్ల సహాయముతో పట్టుకొని వాగు పొంగి పొర్లి నీటి ప్రవాహానికి కొట్టుకొని పోకుండా ఉండే విధంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు.

## ఒఎంసి కౌన్సిల్ సమావేశం వాయిదా

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించాల్సిన నగరపాలక సంస్థ కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు మేయర్ గంగాడ సుజాత సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. తదుపరి సమావేశం తేదిన తరువాత తెలియజేస్తామని పేర్కొన్నారు. కౌన్సిల్ సభ్యులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

సూర్య
www.suryaa.com



# అత్యవసర పనులుంటేనే బయటకు రావాలి: కలెక్టర్

- రెడ్ అలెర్ట్‌లో చీరాల ప్రాంతం
- పనరావాస కేంద్రాలు, పి హెచ్ సి సెంటర్ లు పరిశీలన
- భద్రతా చర్యలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- ప్రజలకు ప్రభుత్వమే అండగా ఉంటుంది: ఎమ్మెల్యే మాల కొండయ్య



సూర్య ప్రతినిధి బాపట్ల

చీరాల: మెంధా తుపాన్ ప్రభావం జిల్లాలో అధికంగా ఉంటుందని రాబోయే రెండు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో అత్యవసర పనులు తప్ప ఎవరూ ఇళ్లనుంచి బయటకు రావొద్దని సూచించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు.సోమవారం చీరాల పట్టణంలో వర్షాల ప్రభావిత ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. ఆయనతో పాటు చీరాల ఎమ్మెల్యే ఎం. మాల కొండయ్య, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు ఉన్నారు.ఈ బృందం ముందుగా మున్సిపల్ కార్యాలయాన్ని, అనంతరం 31వ వార్డు రోశయ్య కాలనీలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, దండుపాలెం లోతట్టు ప్రాంతంలో నీటిని తొలగించే ప్రాంతాన్ని, అలాగే వైకుంఠపురం గ్రామంలోని రేషన్ షాప్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో రాబోయే రెండు రోజులు ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అత్యవసర పనులు తప్ప బయటకు రావొద్దు. లోతట్టు ప్రాంతాల ప్రజలు తమ విలువైన వస్తువులతో సహా పునరావాస కేంద్రాలకు తరలివచ్చి ఉండాలి,అన్నారు.

**లోతట్టు ప్రాంతాలు, రేషన్ దుకాణాలు పరిశీలన**

రోశయ్య కాలనీ వంటి లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండడంతో మోటార్‌ల ద్వారా నీటిని తొలగించే చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అక్కడ మౌలిక సదుపాయాలన్నీ కల్పించనున్నట్టు చెప్పారు. ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన అన్ని మందులు సిద్ధంగా ఉంచాలని, డాక్టర్లు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని సూచించారు. అలాగే, గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వైకుంఠపురం గ్రామంలోని రేషన్ షాప్‌లో బియ్యం, నిత్యావసర వస్తువులు తక్షణమే పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**రెడ్ అలెర్ట్‌లో చీరాల**

చీరాలో సోమవారం 30 మిల్లీమీటర్లు,రేపు వంద మిల్లీమీటర్ల వరకు వర్షం కురిసే అవకాశం ఉంది. లోతట్టు ప్రాంతాల ప్రజలను ఇప్పటికే పునరావాస కేంద్రాలకు తరలించాం. అక్కడ భోజనం,నీరు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు అన్ని ఏర్పాటు చేశాం అని కలెక్టర్ వివరించారు.జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తోందని, ఎస్పీతో సహా అన్ని విభాగాల అధికారులు ఫీల్డ్‌లో ఉన్నారని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాల కొండయ్య మాట్లాడుతూ భారీ తుఫాను ప్రభావం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసింది. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నారు. అన్నారు.జిల్లా యంత్రాంగం ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు అధికారులకు సహకరించాలని, అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, మున్సిపల్ కమిషనర్ మహ్మద్ రసీద్, తహసీల్దార్ గోపీకృష్ణ, ఎంపిడిఓ, మున్సిపల్ సిబ్బంది, మండలాధికారులు పాల్గొన్నారు.



## కుక్కపల్లిని పరామర్శించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

పంగులూరు, మేజర్‌న్యూస్: మాజీ జెడ్పిటిసి టిడిపి పార్టీ మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు ను సోమవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. గత నెలలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోలుకున్న సందర్భంగా కుక్క పల్లి ఏడుకొండలు స్వగహానికి మంత్రి రవికుమార్ వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యంపై ఆరా తీశారు. ఏడుకొండలు ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షులు రావూరి రమేష్, సొసైటీ అధ్యక్షులు అల్లం నేని బ్రహ్మనంద స్వామి, కుక్క పల్లి ఆంజనేయులు, చిన్న ఆదిరెడ్డి పాల్గొన్నారు.

## హక్కుల కోసం ఆయుధం పట్టిన వీరుడు కొమరం భీమ్: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: అడవి బిడ్డల హక్కుల కోసం ఆయుధం పట్టిన వీరుడు కొమరం భీమ్ అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. అడవి బిడ్డల హక్కుల కోసం ఆయుధం పట్టిన ఆదివాసీ వీరుడు కొమరం భీమ్ అని అన్నారు. జల్ జంగల్ జమీన్ నినాదంతో ఎందరో వీరులకు స్ఫూర్తిగా నిలిచిన మన్యం బిడ్డ కొమరం భీమ్ అన్నారు ఆయన వర్ధంతి సందర్భంగా డాక్టర్ లక్ష్మి ఘన నివాళులు అర్పించారు.



## కెజిబివి విద్యార్థినుల ప్రతిభ

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: విజయవాడలో ఈనెల 23, 24తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్‌లో సిఎస్ పురం కస్తూర్బా గాంధీ విద్యాలయం విద్యార్థినులు జానపద నృత్యంలో కెజిబివికి చెందిన పూజ గ్రూప్ మంచిప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయిలో మూడవస్థానం సాధించారు.ఈసందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరచి జానపద నృత్యంలో రాణించిన పూజ గ్రూపును అదేవిధంగా కెజిబివి హిందీ అధ్యపకురాలు అనితను డైట్ ప్రిన్సిపాల్ సుబ్బారావు, స్థానిక కెజిబివి ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, కెజిబివి సిబ్బంది అభినందనలు తెలిపారు.

## తుఫాన్ హెచ్చరికలతో ప్రభుత్వం ముందస్తు చర్యలకు సిద్ధం



దర్శి, మేజర్‌న్యూస్: తుఫాన్ హెచ్చరికలతో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. తుఫాను ప్రభావిత జిల్లాలకు శాటిలైట్ ఫోన్లు అందించడంతో పాటు ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను సిద్ధం చేసిందని అన్నారు. సహాయక చర్యల కోసం ఇరిగేషన్, సివిల్ సప్లైస్, మెడికల్, విద్యుత్ శాఖల సిబ్బందిని సిద్ధం చేసిందని డాక్టర్ లక్ష్మి తెలిపారు. గ్రామాల్లో తుఫాన్ వలన ఏమైనా సమస్యలతో తలెత్తితే తనకు తెలియజేయాలని డాక్టర్ లక్ష్మి కోరారు. తుఫాన్ ప్రభావంతో ఎలాంటి ప్రాణనష్టం ఆస్తి నష్టం జరగకుండా ఆస్తి నష్టం వీలైనంతవరకు తగ్గించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని చర్యలు తీసుకుంటున్నారని డాక్టర్ లక్ష్మీ తెలిపారు. ప్రజల వదంతులను నమ్మకుండా వాస్తవ సమాచారం తెలుసుకునేందుకు అలాగే అవసరమైన సహాయం పొందేందుకు ప్రభుత్వం కేటాయించిన స్టేట్ కంట్రోల్ రూమ్112, 1070 నంబర్లకు, టోల్ ఫ్రీ18004250101కి ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయాలని డాక్టర్ లక్ష్మీ కోరారు.

## మొంథా ప్రభావం అధికారులు అప్రమత్తంగా ఉండాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనంగా, అక్టోబర్ 28 ఉదయం నాటికి 'మొంథా' అనే పేరుతో తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉంది. అక్టోబర్ 28 సాయంత్రం లేదా రాత్రి సమయంలో మచిలీపట్నం కాకినాడ మధ్య మొంథా తుఫాను తీరాన్ని దాటే అవకాశం ఉందని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడుతున్న మొంథా తుఫాను ప్రభావం వల్ల ఈ నెల 27, 28, 29 తేదీలలో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎలాంటి ప్రాణ , ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉండాలని అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని, విద్యుత్, త్రాగునీరు, పారిశుధ్యం సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఏ విపత్తునైనా ఎదుర్కొనేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు అవసరం లేకుండా ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని ఎమ్మెల్యే హెచ్చరించారు.



## కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గిద్దలూరుకు చెందిన విద్యార్థులు కరాటే పోటీల్లో తమ ప్రతిభతో మెరిసి పతకాలు దక్కించుకున్నారు. మంగళగిరిలో ఆదివారం జరిగిన 16వ ఇంటర్ స్టేట్ ఇన్విటేషన్ జపాన్ షిటోరియూ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. జోష్ కరాటే అకాడమీ కోచ్ పి.సత్య వివరాల ప్రకారం బాలికల విభాగంలో 9 సంవత్సరాల లోపు కేటగిరీలో జె.వర్ణిత ప్రథమ స్థానం, 14 సంవత్సరాల లోపు విభాగంలో జి. హారిక ద్వితీయ స్థానం సాధించారు. బాలుర విభాగంలో 9 సంవత్సరాల లోపు బీజీ. శౌర్య, 12 సంవత్సరాల విభాగంలో జి.విష్ణువర్ధన, కె.ప్రదీసాయి పతకాలు గెలుచుకున్నారు. వారి విజయాలతో గిద్దలూరు ప్రాంతంలో ఆనందం నెలకొంది. కోచ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, శ్రమతో సాధించిన ఈ విజయాలు మరింత ప్రేరణ కలిగిస్తాయి అని తెలిపారు.



## సూర్యలంక తీరానికి చేరుకున్న ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: తీవ్ర తుఫాను ను ఎదుర్కొనేందుకు బాపట్ల జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సూర్యలంక సముద్ర తీరా నికి సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల ప్రతిస్పందన దళం సూర్యలంక సముద్ర తీరానికి విచ్చేశారు .కాకినాడ మూడోవ బెటలియన్ (ఎస్ డి ఆర్ యఫ్ )నుండి 35 మంది సిబ్బంది చేరుకున్నారు. వీరు తుఫాన్ నేపథ్యంలో ఎలాంటి విపత్కర పరిస్థితులు నైనా ఎదుర్కొనేందుకు సహకరిస్తారు.

## పక్షవాతంతో బాధపడుతున్న మహిళకు ఎమ్మెల్యే చేయూత



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాములపల్లె రోడ్డులో నివాసం ఉంటున్న షేక్ బేగమున్నిసా గత కొన్ని నెలలుగా పక్షవాతంతో బాధపడుతూ, జీవనం సాగించటానికి ఇబ్బందులు పడుతు ఒదన్న విషయం తెలుసుకున్న గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తక్షణ సహాయంగా రూ.10వేలు, అక్షరాల పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అదే విధంగా నవంబర్ 1వ తేదీ నుండి ఎమ్మెల్యే తన సొంత నిధుల నుండి ప్రతీ నెల రూ.4వేలు పెన్షన్ అందచేయ నున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి బేగమున్నిసా కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.




## టిడిపిలో చేరిన పాలకవేటి బాల చెన్నయ్య

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల సమక్షంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిన్న శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో 20వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ కుమారుడు పాలకవీటి బాల చెన్నయ్య మరియు వారి అనుచరులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికీ టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# పీవీ పాలెం మండలంలోని పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఆర్డిఓ, తాసిల్దార్, ఎంపీడీవో



పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యం లో గ్రామ సచివాలయాల్లో ముందస్తు ఏర్పాట్లు ఆర్డీవో గ్లోరియా పరిశీలించారు. సోమవారం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు ఆర్డిఓ గ్లోరియా పిట్టల వాని పాలెం మండలం చందోలు గ్రామం నీలి బంగారయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావస కేంద్రాలను ఆర్డిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నియోజకవర్గంలోని బాపట్ల కర్లపాలెం పిట్టలవానిపాలెం మూడు మండలాల్లో గ్రామ సచివాలయాల పరిధిలో తుఫాను ఎదుర్కొనేందుకు సామాగ్రి, సిబ్బంది అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించడం జరిగిందన్నారు. అనుకోని సంఘటనలో విద్యుత్ స్తంభాలు, చెట్లు పడిపోవటం, వంటి చర్యలను ఎదుర్కొనేందుకు జెసిబి, నూతన విద్యుత్ స్తంభాలు, టార్చ్ లైట్లు, రైన్ కోట్ లు లైఫ్ జాకెట్స్ అన్ని సిద్ధం చేసి ఉంచడం జరిగిందన్నారు. వృద్ధులు, చిన్నపిల్లలను, గర్భిణీలను, బాలింతలను పునరావస కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా చెరువు గట్టుపై నివాస ముంటున్న ప్రజలను, ఎస్ టి కాలనీ ప్రజలను, పూరి గుడిసెల్లో నివాసముండే వారిని పునరావస కేంద్రాలకు తరలించి వారికి త్రాగునీరు ఆహారం ఔషధాలు అన్ని వస్తువులు కల్పించే విధంగా క్షేత్రస్థాయి అధికారులను నియమించడం జరిగిందన్నారు. మూడు మండలాలలో అన్ని ఏర్పాట్లు చేసుకొని సిద్ధంగా ఉన్నామని గ్లోరియా తెలిపారు. వీరి వెంట తహసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సిహెచ్ శేఖర్, ఆర్ఐ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి సుజాత, హెచ్ఎం బుల్లెమ్మ,వీఆర్వో అరుణ తదితరులు ఉన్నారు.

## రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లను తొలగించిన పినాయుడుపాలెం సచివాలయ సిబ్బంది








**పనులను పర్యవేక్షిస్తున్న మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో**

చీమకుర్తి, మేజర్‌న్యూస్: తుఫాన్ ప్రభావంతో పి.నాయుడుపాలెం గ్రామపంచాయతీకి వచ్చు దారిలో రోడ్డుకి అడ్డంగా చెట్లు విరిగి పడిపోయినవి, అని సమాచారం అందుకున్న పి నాయుడుపాలెం గ్రామ సచివాలయ సిబ్బంది తక్షణమే స్పందించి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని గ్రామ ప్రజల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రోడ్డుకి అడ్డంగా పడి ఉన్న చెట్లను తక్షణమే తొలగించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చేశారు. సంఘటన జరిగిన రెండు నిమిషాలలో సమాచారాన్ని మండల అధికారులకు తెలియజేయగా మండల స్పెషల్ ఆఫీసర్, మైన్స్ అండ్ జియాలజీ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, ఎంపీడీవో కె.రాఘవేంద్ర తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని పనులను దగ్గర ఉండి పర్యవేక్షించి పని పూర్తయ్యేదాకా వారు పని దగ్గరే ఉండి చెట్లను తొలగించారు. మండల అధికారుల తక్షణ స్పందన పట్ల నాయుడుపాలెం గ్రామప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి పి.శంకర్, గ్రామరెవిన్యూఅధికారి నారపరెడ్డి, సచివాలయ సిబ్బంది గ్రామ నాయకులు కూరాకుల కరుణాకర్ రెడ్డి, ఇస్తర్ల ఏడు కొండలు, చలపతిరెడ్డి, మోహన్ రెడ్డి,సుబ్బారెడ్డి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు. తుఫాను కారణంగా ఎటువంటి పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనుటకు పినాయుడుపాలెం గ్రామ సచివాలయ సిబ్బంది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండడమే కాకుండా తుఫాన్ వల్ల కలుగు నష్టాన్ని తగ్గించుటకు ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి పి శంకర్ తెలిపారు.



## తుఫాను పునరావాస కేంద్రం పరిశీలన

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రమాదకరంగా మారిన మొంథా తుఫాను వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా మండలంలో అవసరమైన ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు డిఎల్‌డిఓ కె.శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన సిఎస్‌పురం ఎస్టీప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి పునరావాస కేంద్రంలో వసతులు, వంట పాత్రలు, ఆహారపదార్థాలు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్టీ ప్రాథమిక పాఠశాల పరిసరాల్లోని ప్రజలను అవసరమైన పక్షంలో పునరావాస కేంద్రంలో ఉంచాలని అదేవిధంగా నిరంతరం పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా పరిసరాలలోని ప్రజలతో మాట్లాడుతూ తుఫాను ప్రభావం తీవ్రంగా ఉంటున్నట్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ డిఓ శ్రీనివాసరెడ్డి, యంపీడిఓ ప్రతాప్ రెడ్డి, ఎంఇఓలు ప్రసాదరావు, కొండారెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం, ఐసిడిఎస్ సిబ్బంది, ఉపాధ్యా యులు, స్థానికులు పాల్గొన్నారు.

## తుఫాన్ పట్ల పునరావాస కేంద్రాలు: తాసిల్దార్



పంగులూరు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాను పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ శ్రీ చరణ్ కోరారు. ప్రజలు అవసరాన్ని బట్టి ఇళ్ల నుండి బయటకు రావాలని, ఈ రెండు రోజులు ఎక్కడికి ప్రయాణించవద్దని సోమవారం ఒక ప్రకటనలో ఆయన కోరారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీచరణ్ మాట్లాడుతూ, మండలంలో ఈపాటికి నాలుగు గ్రామాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని, టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఇచ్చామన్నారు. ముప్పవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావసు కేంద్రంలో ఏడు కుటుంబాలకు చెందిన 20 మంది ఉన్నారని తెలిపారు. చందలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఐదు కుటుంబాలకు చెందిన 25 మంది ఉన్నారని, పంగులూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం లో 12 కుటుంబాలకు చెందిన 30 మంది ఉన్నారని, తూర్పు కొప్పెర పాడు గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఐదు కుటుంబాలకు చెందిన 29 మంది ఉన్నా రని శ్రీచరణ్ తెలిపారు. మండల ప్రజలకు తుఫాన్ కారణంగా ఎలాంటి ఇబ్బంది ఏర్పడిన 900081 1918 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి విషయాన్ని తెలపాలని ఆయన కోరారు. మండల స్థాయి అధికారులు అంతా ప్రజలకు అందుబాటులోనే ఉంటారని, ఏ ఇబ్బంది వచ్చినా ఆదుకునేందుకు సిద్ధంగా ఉంటారని తాసిల్దార్ శ్రీ చరణ్ చెప్పారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి కుమారుడు వివాహ రిసెప్షన్ వేడుకలు వెల్దుర్తి మండల కేంద్రంలో సోమవారం జరిగాయి. వివాహ రిసెప్షన్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.



## మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

పంగులూరు, మేజర్ న్యూస్: మొంథా తుఫాను పట్ల మండలంలో పలు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పంగులూరు మండల అభివృద్ధి అధికారి కె. స్వరూపరాణి తెలిపారు. తుఫాను కారణంగా మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు పలు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సోమవారం సాయంత్రం ఆమె తెలిపారు. ఇందుకు సంబంధించి మండలంలోని చెరువులు, రోడ్లను పరిశీలించామన్నారు. మండలంలోని కోటపాడు, కొండమూరు, అలవలపాడు, చెరువులతో పాటు, చందలూరు, ఆరికట్ల వారి పాలెం, పంగులూరు ,నూజిల్లపల్లి గ్రామాల పరిధిలోగల రోడ్లను ,కల్వర్టను పరిశీలించినట్లు చెప్పారు. ప్రస్తుతం ఎలాంటి ఇబ్బంది లేదని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కే. సుమంత్ ,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పి ఆర్) హనుమంతరావు, వీఆర్వో చింపారావు, సెక్రటరీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వెల్లలచెరువు అండర్ బ్రిడ్జి సమస్యను తీర్చండి

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని వెల్లలచెరువు గ్రామానికి వెళ్లేందుకు ప్రధాన రహదారికి గ్రామానికి మధ్యలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వర్షాలు కురిసిన సమయంలో అండర్ బ్రిడ్జి సుమారు మూడు నుండి నాలుగు అడుగుల నీరు ప్రవహిస్తున్నడంతో గ్రామంలోకి ప్రజలు వెళ్లాలన్న గ్రామం నుండి పనులపై బయటకు రావాలన్న వెల్లల చెరువు ప్రజల బాధ వర్ణనాతీతంగా ఉంది. ఈవిషయమై గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు ఆలూరి శ్రీనివాసరావు గ్రామస్తులతో కలిసి వెళ్లి రైల్వే అదనపుడిఆర్ఎం రాకేష్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు అండర్ బ్రిడ్జి వద్ద నీరు నిలబడకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని రానున్న రోజులలో తుఫాను వర్షాల బాధ నుండి నుండి గ్రామాన్ని కాపాడాలని ఆయన విన్నవించారు.

## చీమకుర్తి పోలీస్‌స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం




చీమకుర్తి, మేజర్‌న్యూస్: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా చీమకుర్తి పోలీస్ స్టేషన్ లో సోమవారం విద్యార్థినీ ,విద్యార్థులకు ఓపెన్ హౌస్ ప్రోగ్రాం నిర్వహించడమైనది. పోలీస్ స్టేషన్లో సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణ, రిసెప్షన్ కౌంటర్, లాకప్‌సెల్, చట్టాలు, తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు చీమకుర్తి పోలీస్ స్టేషన్ ఎస్సై యు.వి.కృష్ణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## వాగులు వద్ద జాగ్రత్త చర్యలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు తాళ్లూరు ఎస్ఐ సింగంశెట్టి మల్లికార్జునరావు, సిబ్బంది, తాసిల్దార్ బి.రమణారావు, ఎంపీడీవో పి.అజితతో కలిసి తాళ్లూరు నుండి విఠలాపురం పోవు దోర్నపు వాగు వద్ద ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. రోడ్డుకు రెండు వైపులా తాళ్లు బిగించి పొరపాటున ఎవరైనా జారిపడినా గాని తాళ్ల సహాయముతో పట్టుకొని వాగు పొంగి పొర్లి నీటి ప్రవాహానికి కొట్టుకొని పోకుండా ఉండే విధంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు.

## ఒంగోలు కౌన్సిల్ సమావేశం వాయిదా

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించాల్సిన నగరపాలక సంస్థ కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు మేయర్ గంగాడ సుజాత సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. తదుపరి సమావేశం తేదిన తరువాత తెలియజేస్తామని పేర్కొన్నారు. కౌన్సిల్ సభ్యులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# గ్రామాల్లో సిద్ధంగా ఉండండి

**అధికారులు మూడు రోజులపాటు గ్రామాల్లోనే అందుబాటులో ఉండాలి**

**వర్షం, గాలి ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలి**



పామూరు, మేజర్‌న్యూస్: తీవ్ర వాయు గుండం తుపానుగా మారుతున్న నేపథ్యంలో మండల పరిధిలోని అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ ఆర్.వాసుదేవరావు ఆదేశాలు జారీ చేశారు. వచ్చే మూడు రోజుల పాటు అన్ని శాఖల అధికారులు గ్రామాల్లో అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేశారు. వాయుగుండం ప్రభావంతో ఎక్కడ చిన్న నష్టం కూడా జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి గ్రామంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో పర్యవేక్షిస్తూ తక్షణ సమాచారం ఇవ్వాలని సంబంధిత సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ప్రజల భద్రతను అగ్ర స్థానంలో పెట్టాలని ఎటువంటి విపత్తు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. తాగునీరు, విద్యుత్, రహదారి, వైద్య సేవల్లో అంతరాయం రాకుండా ఆదేశాలు జారీ చేశారు.విపత్తు సమయంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజల్లో భయాందోళనలు రానీయకుండా నిత్యం సమాచారం అందిస్తూ ఉండాలని అధికారులను కోరారు.

## దొనకొండ ఎంఈఓ వైఖరిపై యూటీఎఫ్ నిరసన




దొనకొండ, మేజర్‌న్యూస్: దొనకొండ మండల విద్యాశాఖధికారి -1 ఎస్ సాంబశివరావు ఉపాధ్యాయుల పట్ల అనుసరిస్తున్నటు వంటి వైఖరిని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ దొనకొండ మండల యూనియన్ తీవ్రంగా ఖండించింది. సోమవారం యూటీఎఫ్ మండల సమావేశం అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా యూ టీ ప్రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డివి వీరారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖధికారి-1మండల ఉపాధ్యాయుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ ఉత్తర్వులు కూడా తుంగలో తొక్కేస్తున్నారని ఆరోపించారు. విద్యాభివృద్ధికి తోడ్పడకుండా ఏకపక్ష ధోరణితో అవలంబిస్తున్నారని ఆరోపించారు. అలాగే యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రాజ శేఖర్ మాట్లాడుతూ బదిలీ అయిన ఉపాధ్యాయులకు రిలీవింగ్ విషయంలో డిఇఓ ఆదేశాలను కూడ లెక్కచేయకుండా తన ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తు న్నారని ఆరోపించారువిద్య వనరుల గ్రాంట్లు ప్రభుత్వం విడుదల చేసినప్పటికి ఉపాధ్యాయుల నుండి వివిధ రకాలుగా నిధులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలోవిద్యాశాఖధికారి-1వివరణ కోరగా ప్రభుత్వం నిబంధనల ప్రకారం నేను పనిచేసాని నిబంధనలకు విరుదంగా నేను చేయలేనని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి అంజి నాయక్, సహా అధ్యక్షులు శేషగిరి, గౌరవ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కోశాధికారి నాగ రాజు, సీనియర్ నాయకులు ప్రభుదాస్, విల్సన్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## బ్యాంక్ మేనేజర్‌కు సత్కారం

పామూరు, మేజర్‌న్యూస్: మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్ సోమవారం కంబాలదిన్నె గ్రామంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ వసంత కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి చిత్రపటం అందజేశారు. ఆలయంలోని పవిత్ర తీర్థప్రసాదాలు, శేష వస్త్రాలను మేనేజర్‌కు అందిస్తూ ఆత్మీయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో రేణిమడుగు టిడిపి నాయకులు తలపనేని మాలకొండయ్య, చుంచు మల్లికార్జున, రాయి నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## ముంచుకొస్తున్న 'మొంథా'

**మొదటి పేజీ తరువాయి** విజ్ఞప్తి చేశారు. జిల్లాలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులను కేటాయించడం జరిగిందని, ప్రతి మండలానికి ఒక జిల్లా అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగిందన్నారు. ముఖ్యంగా తీర ప్రాంత మండలాలైన సింగరాయకొండ, టంగుటూరు, కొత్తపట్నం, నాగులుప్పలపాడు మండలాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు.

**27 పునరావాస కేంద్రాలు**

రానున్న 48 గంటలు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఎలాంటి తుపాను నష్టాలు లేకుండా అధికమించే అవకాశం ఉందన్నారు. తుఫాన్ నేపథ్యంలో 27 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రాల్లో తాగునీరు, భోజన వసతి, విద్యుత్ లేకపోతే జనరేటర్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. కమ్యూనికేషన్ ముఖ్యం కాబట్టి సెల్‌ఫోన్ టవర్స్ వద్ద పవర్ బ్యాకప్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సెల్ కంపెనీల ప్రతినిధులకు సూచించడం జరిగిందన్నారు. అలాగే అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. జిల్లాలోని 799 ట్యాంకుల్లో సుమారు 50 ట్యాంకులు పూర్తి నీటి సామర్థ్యంతో ఉండటంతో ప్రతి ట్యాంక్ వద్ద ఒక అధికారిని నియమించి పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. అన్ని శాఖలు పూర్తి యాక్షన్ ప్లాన్‌తో జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉందని కలెక్టర్ తెలియజేశారు.

## మొంథా తుపానుపై అప్రమత్తంగా ఉందాం

**మొదటి పేజీ తరువాయి** అనుమతించవద్దన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రాణ నష్టం జరగకుండా ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీక్షణ సమావేశం ద్వారా పరిస్థితులను సమీక్షిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించిన విషయాలను వివరించారు. చెరువులు, పంట కాల్వలు నిండి పంట పొలాల్లోకి నీరు చేరి జిల్లాలో నష్టం పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రాణ నష్టం జరగకుండా పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు తెలిపారు. జిల్లాలో ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, క్విక్ రెస్పాన్స్ బృందాలను సిద్ధంగా ఉంచామన్నారు. బీచ్ లను తాత్కాలికంగా మూత వేసినట్లు ప్రజలకు హెచ్చరికలు జారీ చేశామన్నారు. రహదారులపై వర్షం నీరు ప్రవహించే ప్రాంతాలను గుర్తించి ట్రాఫిక్ దారి మళ్లించే ఏర్పాట్లు చేశామన్నారు. పునరావాస కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులను ఏర్పాటు చేశామన్నారు.చౌక దుకాణాల వద్ద నిత్యవసర సరుకుల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్ భావన తెలిపారు. అలాగే పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. కూరగాయలు, ఆకు కూరలు సమస్య రాకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. నిరాశ్రయులైన బాధితులకు బియ్యం, పంచదార, పప్పు పంపిణీ చేయడానికి అవసరమైన సరుకులు సిద్ధంగా ఉంచామన్నారు. ఈ సమావేశంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి** వర్చువల్‌గా సమావేశమై, 'మొంథా' తుపాను ముప్పు నేపథ్యంలో చేపట్టవలసిన చర్యలపై దిశా చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయు గుండం తీవ్ర తుపాను మారి ఈ రోజు, 28, 29వ తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర గాలులతో కూడిన భారీ నుండి అతి భారీ వర్షాలు కురియనున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి కష్టాలు కలుగకుండా తగు ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని ఆదేశించారు. తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, మత్స్యకారులు సముద్రంపైకి వేటకు వెళ్లకుండా చూడాలని ఆదేశించారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. శాఖలు వారిగా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ వర్చువల్ సమావేశానికి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పర్యటించిన ఎమ్మెల్యే జనార్ధన్

**మొదటి పేజీ తరువాయి** ఆదేశించారు. వర్షపునీరు ఎక్కడా నిల బడకుండా కాల్వల ద్వారా సాఫీగా వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ అధికారులకు సూచించారు. సోమవారం కొప్పోలులో పర్యటించిన ఎమ్మెల్యే అక్కడ డ్రెయినేజీ సమస్య కారణంగా వర్షపునీరు, మురుగునీరు రోడ్ల మీదకు రావడంతో ఆనీటిని పోతురాజుకాలువకు పంపేందుకు అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను స్వయంగా పరిశీలించారు. అధికారు లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ మొంథా తుపాను నేపథ్యంలో ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట నగర మేయర్ గంగాడ సుజాత, కమీషనర్ కె వెంకటేశ్వరరావు, తహసీల్దార్ మధుసూదన్, పలువురు నాయకులు ఉన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నగరంలో మూడు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. మరో మూడు పునరావాస కేంద్రాలను సిద్ధం చేసి అందుబాటులో ఉంచారు. ఊరచెరువులోని నైట్ షెల్టర్ భవనాన్ని సోమవారం ప్రారంభించారు. ఆగ్లియం స్కూల్, సెయింట్ జేవియర్స్ స్కూల్, సరస్వతి శిశుమందిర్ స్కూల్‌ను సిద్ధంగా ఉంచారు. పునరావాస కేంద్రాలలో భోజనం, తాగునీరు, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేశారు.




# అధికారులు అలెర్ట్‌గా ఉండాలి

**తుఫాన్ ప్రభావాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ చర్యలు చేపట్టాలి**

**కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమును సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజాబాబు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లాలోని ఎప్పటి కప్పుడు పరిస్థితులను తెలుసు కుంటూ తగిన విధంగా చర్యలు తీసు కునేలా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు కంట్రోల్ రూమ్ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల్ క్రిష్ణతో కలసి ఒంగోలు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మొంథా తుఫాన్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి వివరాలను సంబంధిత శాఖల సిబ్బంది నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నీ శాఖలను సమన్వయం చేసుకుంటూ తుఫాను పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అందుకు తగ్గట్టుగా తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని కంట్రోల్ రూమ్ సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, డిజాస్టర్ మేనేజ్మెంట్ పిడి మాధురి, కంట్రోల్ రూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల్లో ఎవర్నీ ఉంచొద్దు

**మొదటి పేజీ తరువాయి** ప్రాంతాల్లో 1,547 మంది గర్భిణీలు, బాలింతలను గుర్తించామని, తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించా లన్నారు. అత్యవసర పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా అధిక వర్షాలు కురిసే జిల్లాలోని 20 మండలాలకు బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కొక్క మండలానికి మూడు చొప్పున మొత్తం 60 బస్సులను మండల కేంద్రాలలో సిద్ధంగా ఉంచాలన్నారు. సచివాలయాల వద్ద జెసిబి యంత్రాలు, చెట్లు పడితే తొలగించడానికి కోత యంత్రాలను సిద్ధంగా ఉంచాలన్నారు. జిల్లాలోని 455 మొబైల్ ఫోన్ టవర్స్, సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉంచాలన్నారు. అత్యవసర పరిస్థితుల నేపథ్యంలో డ్రోన్లు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రత్యేక అధికారి వేణుగోపాల్ రెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.భావన, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలోని బీచ్‌లను మూసివేశాం

**ఎస్పీ బి.ఉమామహేశ్వర్**

సూర్యప్రతినిధి, బాపట్ల: విపత్తు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు భద్రత కల్పించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం సంసిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఉమెన్ హెల్ప్ డెస్క్‌లో నిర్వహిస్తున్న రికార్డును పరిశీలించారు. ఫిర్యాదు వివరాలను రికార్డుల్లో క్షుణ్ణంగా నమోదు చేయాలన్నారు. ఆ ఫిర్యాదుపై తీసుకున్న చర్యలు తదితర వివరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. వివిధ సమస్యలతో స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించారు. రేపల్లె సర్కిల్ మ్యాప్‌ను చూస్తూ సర్కిల్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.



# జిల్లా పిఈటి అసోసియేషన్ కోశాధికారిగా 'చేబ్రోలు'




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల కోశాధికారిగా తమ్మన మల్లికార్జున రావు ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చేబ్రోలు శ్రీనివాసరావు ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందులూరి రామకోటేశ్వరరావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్లవి కన్వెన్షన్ హాలులో బాపట్ల జిల్లా పి డి మరియు పి ఈ టీ అసోసియేషన్ కు 2025-27 సంవత్సరాలకు ఆంధ్రప్రదేశ్ మరియు బాపట్ల జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలకు స్టేట్ అబ్జర్వర్ గా వినయ్ పల్నాడు ప్రెసిడెంట్ స్వర్ణ రాజు, సెక్రటరీ ఖాదర్ మస్తాన్, శరత్, విష్ణు ముఖ్య అతిథులుగా విచ్చేశారన్నారు. నూతన అధ్యక్షులుగా యం సాంబశివరావు, ప్రధాన కార్యదర్శిగా నారాయణ, కోశాధికారిగా భట్టిప్రోలు వ్యాయామ ఉపాధ్యాయులు చేబ్రోలు శ్రీనివాసరావు ను ఎన్నుకోవడం జరిగిందని రామకోటేశ్వరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావు, ప్రధానోపాధ్యాయులు చందలూరి రామకోటేశ్వరరావు, స్కూల్ కమిటీ చైర్మన్ అత్తోట సుగుణ, ఉపాధ్యాయులు కె కోటేశ్వరమ్మ, చన్న వెంకట ఉమామహేశ్వరరావు, బెల్లంకొండ శ్రీనివాసరావు, వంగ శ్రీధరరావు, నంబూరి శ్రావు, లక్ష్మీపార్వతి, సత్యరత్న తదితర ఉపాధ్యాయులు పాఠశాలలో జరిగిన సన్మాన సభలో చేబ్రోలు శ్రీనివాసరావు మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని కోశాధికారి పదవికి వన్నె తేవాలని అభినందించి, సత్కరించారు.



## గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: మండలంలోని ట్రాఫిక్ గ్రామానికి చెందిన పెదిపాముల మరియదాసు (50)అనారోగ్య కారణాలతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ క్రైతేపల్లి షాలెం రాజు మృతుడుమరియదాసు మట్టి ఖర్చులు నిమిత్తం రూ 5000 లు ఆర్థిక సహాయాన్ని గ్రేస్ ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందించారు. ఈ సందర్భంగా గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు మరియదాస్ కుటుంబాన్ని పరామర్శించి నగదు అందించారు, గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు ఉన్నారు.



## పంటలను వర్షాల నుంచి కాపాడుకోవాలి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: అధిక వర్షాల కారణంగా పంట పొలాల్లో నీరు చేరి పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున రైతులు పంటలను కాపాడుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రేమ్సాగర్ తెలియజేశారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల్లో రైతులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వర్షాల కారణంగా పంటలను కాపాడుకునే విధానం పై అవగాహన కల్పించారు, గాలులకు పంటలు నేలకొరిగి నీటిలో ఉన్న పక్షంలో వాలిపోయిన పంట పై ఉప్పునీటి ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు. నీటిని తొలగించిన తర్వాత దిగుబడి రాకుండా ఎకరాకు పృపి కోజోల్ 400 మిల్లీమీటర్ల పిచికారి చేయాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు అందజేశారు ఆయనతోపాటు ఏ ఈ ఓ లు శిరీష, షాహిద్, దీప్తి రైతులు పాల్గొన్నారు.

## క్లోరినేషన్, తుఫాన్ జాగ్రత్తలపై ప్రజలలో అవగాహన



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మీర్జా పేట, గ్రామ ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా తర్లుపాడు మండలం మీర్జా పేట గ్రామ పంచాయితీ కార్యదర్శి కాళంగి శ్రీనివాసులు, కీలక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామంలో క్లోరినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం, మొంత తుఫాన్' వల్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దెబ్బతిన్న భవనాలపై పునరావాస అవగాహన కల్పించారు ఆరోగ్యభద్రతకుక్లోరినేషన్గ్రామంలో తాగునీటిశుద్ధిలోభాగంగాపంచాయితీ కార్యదర్శి ఆధ్వర్యంలో అన్ని తాగునీటి వనరులు, పైప్‌లైన్ల వద్ద క్లోరినేషన్ ప్రక్రియను పర్యవేక్షించారు. వర్షాకాలం, తుఫానుల నేపథ్యంలో నీటి కాలుష్యం పెరగకుండా, అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలు శుభ్రమైన తాగునీటిని మాత్రమే వినియోగించాలని, దీనివల్ల డయేరియా వంటి రోగాల బారిన పడకుండా ఉండవచ్చని కార్యద ర్శి వివరించారు. మొంత తుఫాన్ కారణంగా దెబ్బతిన్న మట్టి భవనాల పరిశీలన తుఫాన్ కారణంగా దెబ్బతిన్న మట్టి భవనాలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను కార్యదర్శి, బృందం స్వయంగా సందర్శించింది. ఈ ఇళ్లలో నివసించేవారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు మారాలని, బలహీనంగా ఉన్న భవనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దర్బాసుల మీరయ్య, పెసల వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్స్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## తుఫానును ఎదుర్కొన్నందుకు అన్ని ఏర్పాట్లు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ హెచ్చరికలతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిజాంపట్నం ఎస్సై కందుల తిరుపతిరావు సోమవారం తన సిబ్బందితో స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలను సందర్శించి ప్రజలను అప్రమత్తం చేసి పలుసూచనలు ఇచ్చారు. నిజాంపట్నం హార్బర్ ని సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించారు. హార్బర్ పక్కనే ఉన్న విలియంబూత్ నగర్ ఎస్టీ కాలనీని సందర్శించి అక్కడ నివసించే ప్రజలను అప్రమత్తం చేశారు. తుఫాను ప్రభావం అధికంగా ఉండటంతో అక్కడ ఉన్న కుటుంబాల వారిని నిజాంపట్నంలోని పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. మరియు కార్తీక పౌర్ణమి సందర్భంగా యాత్రికులు సముద్ర తీరానికి వచ్చే అవకాశం ఉందని సముద్రానికి వెళ్లే మెయిన్ రహదారిని తాత్కాలికంగా మూసివేసి బందోబస్తు నిర్వహించారు. తుఫాను దృష్ట్యా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా అన్ని ఏర్పాట్లు చేసుకుని సిద్ధంగా ఉన్న ఎస్సై తిరుపతిరావు మరియు సిబ్బంది.

## 18 నెలల్లో సుపరిపాలన అందించిన కూటమి ప్రభుత్వం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: గత 18 నెలల్లో కూటమి ప్రభుత్వం ప్రజల అంచనాలను నెరవేర్చుతూ సుపరిపాలన అందించిందని మండల పార్టీ అధ్యక్షుడు పొట్ల గోవిందు అన్నారు. పుల్లలచెరువు మండల కేంద్రంలో సోమవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందని, ముఖ్యంగా రైతులకు రైతు భరోసా, ఆటో వాళ్లకు, మహిళల స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక బలపరచడం, వృద్ధులకు పింఛన్లు వంటి పథకాల ద్వారా నేరుగా లబ్ధి చేకూరుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని, రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం అధికారులు కృషి చేస్తున్నారని ఆయన వివరించారు. కార్యకర్తలు గ్రామ గ్రామాన తిరిగి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలంటూ పిలుపునిచ్చారు.

## ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రాయితీలు విడుదల చేయాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు వంద శాతం రాయితీలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఏపీ ఎస్సీ ఎస్టీ ఇన్సెంటివ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు, సోమవారం ప్రకాశం జిల్లాలోకలెక్టర్ కార్యాలయంలో కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి రవి కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ వినతి పత్రం సమర్పించారు. యాక్షన్ కమిటీ ఆర్గనైజేషన్ కార్యదర్శి వి.భక్తవత్సలం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. తుఫాను ఎదుర్కొనేందుకు జిల్లా కలెక్టర్ పిజరాజాబాబు బాగా బిజీగా ఉన్నందున ఆయన ఆదేశాల మేరకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ వినతి పత్రాన్ని కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని ఏవో తెలిపారు. ఈ లెటర్‌ను పంపించే ప్రక్రియను ఏఓ తక్షణం ప్రారంభించారు. జిల్లా మొత్తం మీద 40 యూనిట్లకు సంబంధించి 20 మంది ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, జాన్ వెస్లీ, ప్రశాంత్ సంపత్, క్రాంతి కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన వెలిగండ్లలోని ఎస్సీ, బిసి బాలుర వసతి గృహాలు, కస్తూర్బా హైస్కూల్‌ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, మండల విద్యాశాఖ అధికారి దాస్ ప్రసాద్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న వసతులు సదుపాయాలను విద్యార్థిని, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విద్యార్థిని, విద్యార్థులు ఎవరు బయటకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు కోసం తయారు చేసిన భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, మండల విద్యాశాఖ అధికారి దాస్ ప్రసాద్ కస్తూర్బా హైస్కూల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీరామ్ సుశీలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, మండల విద్యాశాఖ అధికారి దాస్ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో సంధ్యారాణి, కస్తూర్బా హైస్కూల్ సిబ్బంది, ఎస్సీ, బిసి సిబ్బంది పాల్గొన్నారు.

## మనోవికాస కేంద్రానికి రిలయబుల్ ట్రస్ట్ చేయూత



ఒంగోలు, మేజర్‌న్యూస్: పట్టణంలోని మానసిక దివ్యంగుల్లో ప్రత్యేక ప్రతిభాపాటవాలు ఉంటాయని వారి పునరావాసానికి తమ వంతు చేయూతనందిస్తామని రిలయ బుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి తెలిపారు. ఒంగోలు పట్టణంలో నిర్వహిస్తున్న ఉమా పునరావాస కేంద్రంలోని చిన్నారులకు రూ.ఒక లక్ష విలువైన నిత్యావసర సరుకు లను చిన్నారు లకు అవసరమైన వస్తువులను ఆయన చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. రవి మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టా లని, అవసరం ఉన్నవారికి సహాయం అందించాలని రిలయబుల్ ట్రస్టును ప్రారంభించామని తెలిపారు. పేద విద్యార్థుల విద్యాభి వృద్ధికి, మాన సిక దివ్యాంగుల, కుష్టు బాధితుల వేదన తీర్చేం దుకు, మహిళల స్వయం ఉపాధికి రిల యబుల్ ట్రస్టు సహకారం అందిస్తున్నామని తెలి పారు. ఒంగోలు పట్టణంలో పునరావాస కేం ద్రాన్ని నిర్వహిస్తున్న ఎస్‌పిరెడ్డి ఆయన అభినం దించారు.



## తుఫాను దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: మంథా తుఫాను ప్రభావం వల్ల ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు పడతాయని అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ సుశీల సోమవారం తెలిపారు. గ్రామంలోని ప్రజలతో ఆమె మాట్లాడుతూ మంగళ, బుధ వారాలు ప్రయాణాలు రద్దు చేసుకుని ఇంటి వద్దనే ఉండాలని ఆమె తెలియజేశారు. ప్రభుత్వ సూచనల మేరకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## సంగమేశ్వరస్వామికి వెండిపళ్లెం అందజేత

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజుపాలెం గ్రామంలో శ్రీపార్వతి సమేత కూడలి సంగమేశ్వరస్వామి దేవస్థానం స్వామివారికి నెల్లూరు రాజశేఖర్ కంటి ఆస్పత్రి అధినేత డాక్టర్ పాబోలు రాజశేఖర్ డాక్టర్ జ్యోతి దంపతులు సుమారు లక్ష రూపాయలు విలువ గల వెండి పళ్లెం అందజేశారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ రాజశేఖర్ దంపతులు స్వామివారికి పంచామృత అభిషేకం పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు దేవస్థానం నిర్వాహకులు వెండిపళ్లెం దాతలు డాక్టర్ రాజశేఖర్ జ్యోతి దంపతులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు డాక్టర్ రాజశేఖర్ జ్యోతి దంపతులు, పాబోలు రమేష్, పందిళ్ళ ఎల్లయ్య తదితరులు ఉన్నారు.



# సమన్వయంతో పని చేయండి

అనునిత్యం రైతుల సంక్షేమానికి కృషి చేయాలి - కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకరావాలి

ఏఎంసి ఛైర్మన్ల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల





ఒంగోలు, మేజర్‌న్యూస్ : సమన్వయంతో పని చేస్తూ అనునిత్యం రైతుల సంక్షేమానికి కృషి చేస్తూ కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకరావాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. సోమవారం నగరంలోని ఒంగోలు వ్యవసాయ కమిటీ ప్రాంగణంలో జిల్లాలోని ఏఎంసి ఛైర్మన్‌లు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా దామచర్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో లేనపుడు మీరందరూ కష్టపడ్డారని మిమ్మల్నీ గుర్తించి కూటమి ప్రభుత్వం ఏఎంసి ఛైర్మన్లుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. కాబట్టి మీ ప్రాంతంలోని రైతులకు ఉపయోగపడేలా మీరందరూ కష్టపడి మంచిపేరు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్లకు పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ సుజాత, ఏఎంసి ఛైర్మన్లు పాల్గొన్నారు.

# ప్రభావిత ప్రాంతాల్లో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి :మంత్రి అనగాని



రేపల్లె మేజర్‌న్యూస్: తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ప్రాణ నష్టం సంభవించ కుండా రక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారులకు సూచించారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, రోగులను గుర్తించి సురక్షిత ప్రదేశాలకు తరలించి వైద్య సేవలు అందించాలన్నారు.ప్రాణ నష్టం సంభవి ంచకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, రక్షిత తాగునీరు, పాలు, ఔషధాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. పునరావాస కేంద్రాలకు వెళ్లిన ప్రజల ఇళ్లకు భద్రత కల్పించాలన్నారు.మొంథా తుపాను కాకినాడ ప్రాంతంలో తీరం దాటనున్న నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. తుపాను ప్రభావం ఉండనున్న క్రమంలో ప్రభావిత ప్రాంతాల్లో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం లేకుండా రక్షణ చర్యలు చేపట్టాలని, ప్రభావిత ప్రాంతాల ప్రజలను ముందస్తుగా పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. తుపాను తీవ్రత ఉన్నందున మత్స్యకార గ్రామాలను మత్స్యశాఖ అధికారులు అప్రమత్తం చేయాలి. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా కట్టడి చేయాలి.మత్స్యకారుల బోట్లు దెబ్బ తిన కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల్లో సౌకర్యాల కల్పన, ప్రజలకు నిత్యవసర సరుకుల పంపిణీ, ఇళ్లు కూలడం, దెబ్బ తినడం వంటి సంఘటనలు జరిగితే తక్షణ సాయం చేయడం వంటి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# ప్రజలు, రైతులను అప్రమత్తం చేయండి

రెవిన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులకు ఎమ్మెల్యే ఏలూరి ఆదేశం



పర్చూరు, మేజర్‌న్యూస్: మొంథా తుపాను నేపథ్యంలో ఏవైనా పరిస్థితులు తలెత్తినా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశించారు. సోమవారం రాత్రి ఆయన తాసిల్దార్లు, విభాగాల అధికారుల తో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తో తుఫాను ప్రభావంపై ఎమ్మెల్యే ఏలూరి చర్చించారు. తుపాను ప్రభావిత మండలాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ తుపాను కారణంగా ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. కారంచేడు పునరావాస కేంద్రం ఆహారం, త్రాగునీరు, వైద్యసేవలు, విద్యుత్ సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాలకు వెళ్లిన ప్రజల ఇళ్ల భద్రతను కూడా పోలీస్ విభాగం పర్యవేక్షించాలన్నారు. తుపాను సమయంలో రెవిన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు కీలక పాత్ర పోషించాలన్నారు.ముంపు ప్రాంతాల్లో భద్రత చర్యలను పర్యవేక్షించడంలో రెవిన్యూ అధికారులు ముందుండాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు మార్గనిర్దేశం చేసి పొలాల్లో నిల్వ ఉన్న పంటలను రక్షించేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రతి మండల తాసిల్దార్, సర్కిల్ ఇన్స్పెక్టర్, వ్యవసాయాధికారి తుపాను పరిణామాలపై సమన్వయం చేసుకుంటున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 24 గంటల కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు.





శ్రీశైలంలోని మల్లికార్జున స్వామిని, ప్రకాశంజిల్లాలోని త్రిపురాంతకంలో శ్రీబాల త్రిపుర సుందరి దేవి ఆలయంలో కుటుంబ సమేతంగా దేవతామూర్తులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖామంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు.

# పదవికి వన్నె తెస్తా

రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య ఛైర్మన్‌గా మండవ జయంత్‌బాబు పదవీ బాధ్యతలు స్వీకరణ




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య ఛైర్మన్‌గా మండవ జయంత్ బాబు బాధ్యతలు స్వీకరించారు. పూజా కార్యక్రమాలు నిర్వహణా నంతరం, సమాఖ్య ఎండి నర్రా సురేంద్ర ముందుగా ఛైర్మన్‌తో తదనంతరం ఇద్దరు డైరెక్టర్లుగా కోమటినేని వీరభద్రరావు, మాచవరపు జాన్ ప్రమాణస్వీకారం చేపించారు. జయంత్ బాబు మాట్లాడుతూ రైతు కష్టపడి ఉత్పత్తి చేసే ప్రతి పొగాకు ఆకులో వేలాది కుటుంబాల జీవనం దాగి ఉంటుంది. రైతు శ్రమకు గౌరవం ఇవ్వడం అంటే మనం అదృష్టంగా భావించాలన్నారు. ప్రభుత్వం, అధికారులు, వ్యాపారులు అందరూ కలిసి రైతు సంతోషంగా ఉండే విధంగా కృషి చేస్తానని తెలిపారు. రైతు నవ్వితేనే దేశం వెలుగుతుంది. రైతుల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి, వారికి సరైన మార్కెట్ ధర లభించేందుకు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమానికి హాజరైన రైతులు,నాయకులు ఎంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య సిఈవో -జీ హరనాథ్, సమాఖ్య మాజీ అధ్యక్షులు చుంచు శేషయ్య, మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ మండవ రంగారావు, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ కామేపల్లి శ్రీనివాసరావు, సమాఖ్య మాజీ డైరెక్టర్లు మండవ నరసింహారావు, మండవ రవి, మాజీ సమాఖ్య ఉపాధ్యక్షులు అబ్బూరి శేషగిరిరావు, గోల్డెన్ గ్రానైట్స్ మండవ రవి, సంతనూతలపాడు మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరి బాబు, నాగులుప్పలపాడు మండల అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్, గొల్లపూడి సుబ్బారావు, మండవ మురళి, రైతులు ,సమాఖ్య సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.



## ఉత్కంఠగా ముగిసిన బ్యాడ్మింటన్ పోటీలు

పర్చూరు, మేజర్‌న్యూస్: లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ మరియు ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 24 నుండి 27వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 13 బాల బాలికల క్వాలిఫైయింగ్ పోటీలు లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీలో జయప్రదంగా ముగిశాయి. అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన క్వాలిఫైయింగ్ పోటీల్లో బాల బాలికలు నువ్వా నేనా అన్నట్టుగా ఆడి తమ సత్తా చాటారు. మొత్తం బాల బాలికలకు 343 మ్యాచులు నిర్వహించగా అందులో బాలికల సింగిల్స్‌లో కృష్ణా జిల్లాకు చెందిన శ్రీరామ్ కావ్య విజేతగా నిలిచారు అదే జిల్లాకు చెందిన కియా కొసరాజు రన్నర్ నిలిచారు. బాలుర సింగిల్స్‌లో నెల్లూరు జిల్లాకు చెందిన వర్షిత్ విజేతగా రన్నర్‌గా కర్నూల్ జిల్లాకు చెందిన రేహాన్ నిలిచారు. బాలికల డబుల్స్‌లో నెల్లూరుకు చెందిన వెంకట లతా రెడ్డి కృష్ణా జిల్లాకు చెందిన శ్రీరామ్ కావ్య విజేతగా విశాఖపట్నంకి చెందిన ఏవిల్య ప్రియాంక్, శ్రీ ప్రవ్య రన్నర్స్‌గా నిలిచారు. బాలుర డబుల్స్‌లో విజయవాడకు చెందిన సుహాస్ కొండేపి విశాఖపట్నం చెందిన రిత్విక్ విజేతలుగా నెల్లూరుకు చెందిన మనోహర్ రెడ్డి వసంత్ రమేష్ రన్నర్స్ గా నిలిచారాని లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ ఫౌండర్ ప్రెసిడెంట్ అద్దంకి మురళీకృష్ణ మరియు ప్రకాశం జిల్లా బ్యాట్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి పి.విజయకృష్ణ తెలియజేశారు. టోర్నమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీగా రఘు బాబు వ్యవహరించారు.





# పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా:ఎమ్మెల్యే దామచర్ల

52 మందికి రూ.60,99,000 సిఎం రిలీఫ్ మంజూరు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత ఆర్థిక అండగా నిలుస్తుందని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలు నియోజకవర్గ పరిధిలో 52 మందికి రూ.60,99,000 ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు అయ్యింది. సోమవారం ఒంగోలు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు నగదు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి బంధువులు ఉన్నారు.

# మొంథా తుఫానుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మొంథా తుఫానుగా తీవ్రప్రభావం చూపుతున్నట్లు వాతావరణశాఖ హెచ్చరికల నేపధ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని డివిజనల్ అభివృద్ధి అధికారి,మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి అధికారులు అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండలస్థాయి అధికారులతో సమీక్షించి మొంథా తుఫానువల్ల భారీవర్షాలు కురిసి తీవ్రనష్టం జరిగే అవకాశం ఉన్నట్లు తుఫాను ఎదుర్కొనేందుకు అధికారులు సిద్దంగా ఉన్నట్లు గ్రామాల్లో తుఫాను



ప్రభావాన్ని ప్రజలకు తెలియజేసి జాగ్రత్తలు పాటించాలని సూచించినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ప్రొక్లెయినర్లు,అంబులెన్స్, బస్సులు అందుబాటులో ఉంచినట్లు మొంథా తుఫాను ప్రభావం కారణంగా మూడురోజులు విస్తారంగా భారీవర్షాలు కురిసి ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరమైన పక్షంలో అందుబాటులో ఉన్న అధికారులకు సమాచారం ఇవ్వాలని 24గంటలు అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్ డిఓ శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్, యంపీడీఓ వి.ప్రతాప్ రెడ్డి,యస్ఐ యం.వెంకటేశ్వర్లునాయక్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, వైద్యసిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యుత్తు వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: తుపాను హెచ్చరికల నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు కరెంట్ తో అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ మండల అధికారి దుర్గాప్రసాద్ తెలిపారు.కర్లపాలెం మండల ఇంచార్జి విద్యుత్ శాఖాధికారి గా ఎస్ వి దుర్గాప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విద్యుత్ శాఖ ఏ ఈ గా పని చేసిన బాషా సెలవుపై వెళ్లడంతో ఇంచార్జి బాధ్యతలను స్వీకరించినట్లు దుర్గాప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తుపాను వల్ల ఏమైనా విద్యుత్ స్తంభాలు పడిపోయిన కరెంట్ వైర్లు తెగిన వెంటనే సబ్ స్టేషన్ సమాచారం ఇవ్వాలని కోరారు.ఇంచార్జి బాధ్యతలు చేపట్టిన దుర్గాప్రసాద్ ను లైన్ మెన్ లు,సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు



## మొంథా తుఫాన్ ఎదుర్కొనేందుకు సిద్ధం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ ఎదుర్కొనేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది సంసిద్ధంగా ఉన్నారని చెరుకుపల్లి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అన్నగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు నిజాంపట్నం, నగరం, చెరుకుపల్లి, మండలాలలో విద్యుత్ శాఖ సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. విపత్తులు వచ్చినప్పుడు ఎదుర్కొని విద్యుత్తులో అంతరాయం ఏర్పడినప్పుడు ఎలెక్ట్ గా ఉండి వెంటనే పునర్దనా చేసి నిరంతరం విద్యుత్ అందిస్తామన్నారు . తుఫాను సమయంలో వర్షం, గాలులు వస్తాయని గ్రామ ప్రజలు విద్యుత్ వైర్లు కిందకు వెళ్ళొద్దన్నారు. తుఫాను సమయంలో ఈదురు గాలులు వచ్చినప్పుడు విద్యుత్ స్తంభాలుగాని, వైర్లు తెగిపోవటం లాంటివి జరిగినప్పుడు మా సిబ్బంది వెంటనే స్పందించి అంతరాయం లేకుండా మరమ్మత్తు చేపడతామన్నట్లు చెప్పారు. దీని కొరకు నిజాంపట్నంలో ప్రత్యేకించి మా సిబ్బందికి పునరావాస భవనాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు విడుదల చేయాలి

వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం వెలిగండ్ల మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ధర్నా చేపట్టడం జరిగినది. ఈ ధర్నాలో మండల సిఐటియు కన్వీనర్ రాయల మాలకొండయ్య పాల్గొని మాట్లాడుతూ ఈ పథకం మొదలై ఇప్పటికే 15 సంవత్సరాలు కావస్తున్న నేటికీ నెలకు రూ.3వేలు వేతనమే ఇస్తున్నారని, ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ మధ్యాహ్న భోజన కార్మికుల తలరాతలు మారలేదని వారు అన్నారు. ఈరోజు కనీస రోజు వారి కూలీ మహిళలకు 400 ఇస్తున్నారని ప్రభుత్వ పథకం కదా అని ఆశతో ఎదురుచూస్తూ రోజుకు వంద రూపాయలతోనే చేస్తున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర కూ టమీ ప్రభుత్వం పునరాలోచించి కనీస వేతనంగా రూ.10వేలు ఇవ్వాలని, జూలై నుంచి రావలసిన పెండింగ్ వేతనాలు, బిల్లులు వెంటనే విడుదల చేయాలని, బడ్జెట్లో మెనూ చార్జీలు పెంచాలని జోన్లు వారీగా మెనూను రద్దుచేసి రాష్ట్రవ్యాప్తంగా ఒకే మేము అమలు చేయాలని, ప్రైవేట్ సంస్థలకు ఈ పథకాన్ని అప్పగించ రాదని, ఉపాధి భద్రత కల్పించాలని, పథకం అమలకు కనీస సౌకర్యాలు కల్పించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని మండల విద్యా వనరుల అధికారి షేక్ ఖాదర్ బాషా, ఎంఏ దాస్ ప్రసాద్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల మండల యూనియన్ అధ్యక్షులు గుంటకాని నాగమ్మ, సహాయ కార్యదర్శి బొప్పరాజు అనంతలక్ష్మి, కార్మికులు దేవరకొండ కాశమ్మ, కాకర్ల వెంకటసుబ్బమ్మ, చిలంకూరు యోగమ్మ, దేవి రెడ్డి అనంతమ్మ, పి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.




## వృద్ధురాలకు బియ్యం సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ బాపట్ల ఆధ్వర్యంలో, ప్రతి సోమవారంలో భాగంగా కర్లపాలెం మండలం చింత యపాలెం గ్రామంలో నివసిస్తున్న ఒక నిరుపేద వద్ద మహిళకు 10 కేజీల బియ్యం ఫౌండేషన్ అధ్య క్షులు శివాజీ రాజు అందజేసి నారు. ఈ సందర్భంగా శివాజీ రాజు మాట్లాడుతూ ,మా వంతు సహాయంగా బియ్యము, నిత్యవసర సరుకులు, దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్నవారికి ఆర్థిక చేయూత అందించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్ గౌడ్ , నక్క రమేష్, కోసూరి వెంకటేశ్వర్లు, తిరువీధుల రవికుమార్, పమిడి శ్రీనుబాబు , బోయపాటి శ్రీను పాల్గొన్నారు



## ఎస్సీ హాస్టల్‌ను ఏఎస్‌డబ్ల్యూ అధికారిణి రబియా బేగం తనిఖీ

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడులోని ఎస్సీ హాస్టల్‌ను సోమవారం ఏ.ఎస్.డబ్ల్యూ. రబియా బేగం, మండల విద్యాశాఖ అధికారి డి.వెంకా రెడ్డి తనిఖీ చేశారు. హాస్టల్లో 30 మంది విద్యార్థులకు గాను 16 మంది ఉన్నట్లు గుర్తించారు. ఇళ్లకు వెళ్లిన విద్యార్థులకు సంబంధించి వారి తల్లిదండ్రులతో ఏఎస్‌డబ్ల్యూ అధికారిణి రబియా బేగం ఫోన్లో మాట్లాడారు. విద్యాభివృద్ధిలో భాగంగా మీ పిల్లలు, విద్యార్థులను త్వరగా హాస్టల్‌కు పంపించాలని ఆమె వారిని కోరారు. విద్యార్థులకు ఈ సందర్భంగా అవగాహన కలిగించారు. తుఫాన్‌లో భాగంగా భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని హాస్టల్ వార్డెన్ రవికి ఈ సందర్భంగా ఆమె సూచించారు. విద్యార్థులను విద్యా తదితర రంగాలు, వసతులపై ఏఎస్‌డబ్ల్యూ అధికారిణి రబియా బేగం ప్రశ్నించారు. హాస్టల్ పరిసరాలు పరిశుభ్రతగా ఉంచుకోవాలన్నారు. హాస్టల్ నిర్వాణపై ఏఎస్ డబ్ల్యూ అధికారిణి రబియా బేగం, ఎంఈఓ. వెంకా రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ వార్డెన్ రవి ఈ సందర్భంగా అధికారులకు విద్యార్థుల పనితీరు, వసతులపై వివరించారు.

## మండల టిడిపి ఎస్సీ సెల్ కమిటీ నియామకం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలమేరకు మండల టిడిపి యస్సీసెల్ కమిటీ కార్యవర్గాన్ని సోమవారం మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ నియమించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల యస్సీసెల్ కమిటీ అధ్యక్షుడుగా కువ్వారపు యేసురత్నం, ఉపాధ్యక్షులు ఊటుకూరి ప్రసాద్, గొల్లపల్లి ప్రభుదాస్, ప్రధానకార్యదర్శి బలభద్ర రవి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా యద్ద మోషే, నందిపోగు రాజేష్, మైలారి శేఖర్, కార్యదర్శులు సూరిపోగు కొండయ్య, యాసరపు దానియేలు, పట్రా నారాయణలను నియమిస్తూ ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మండల యస్సీసెల్ కమిటీ కార్యవర్గాన్ని అభినందిస్తూ యస్సీసెల్ నాయకులు గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు ప్రజల్లో తీసుకువెళ్లి పార్టీఅభివృద్ధికి కృషిచేయాలని తెలిపి సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బూరి రమేష్, యన్.సి.మాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, కోనంగి వెంకటకొండయ్య, ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య, బత్తుల వెంకటాద్రి, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, పోకల మాల్యాద్రి, రేనాటి వెంకటేశ్వర్లు, ఏఎంసి డైరెక్టర్ బి.వి.రమణ, తోట చిన్నా, అన్నెబోయిన తిరపతయ్య, మహబూబ్ బాషా, పోకల రవిచంద్ర, కె.యేసు, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## శివనామ స్మరణతో కార్తీక పూజలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు.కార్తీక సోమవారంను పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ గంగా గౌరీ సమేత బదరి కేదారేశ్వరస్వామి శివాలయంలో ఆలయ అర్చక స్వామి వాసుదేవశాస్త్రి ఆధ్వర్యంలో గణపతిపూజ, పుణ్యాహవాచన ,అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు.కార్తీక సోమవారం కావడంతో ఉదయాన్నే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి శివలయంకు చేరుకొని ఆలయ ప్రదక్షిణలు చేశారు.ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగించి కుంకుమ పూజలు చేసారు. స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పానుగంటి హరినాధబాబు,తునుగుంట్ల రామ్మోహన్ రావు,కృష్ణమూర్తి ల సహకారంతో భక్తులకు ప్రసాదంను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పరిమి రామకృష్ణశాయి,రామకృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## దానిమ్మ పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని మారెడ్డిపల్లి, వెంకటాచలం పల్లె, చలివేంద్రం గ్రామాలలో దానిమ్మ సాగు చేసే రైతుల పొలంలో ఉద్యాన శాఖ అధికారి ఎం.రవి వెంకన్న బాబు క్షేత్ర సందర్శనలు నిర్వహించారు. క్షేత్ర సందర్శనలో భాగంగా దానిమ్మ తోటలో బ్యాక్టీరియా ఆకు మచ్చ తెగులు ఆశించి నష్టం కలుగుచేయడం గుర్తించి దానిమ్మ తోటలలో అధిక వర్షాలకు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. ఈ క్షేత్ర సందర్శనలో విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ పవన్ , కోటేశ్వర్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

# శివాలయంలో కార్తీక సోమవార పూజలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలోని అతిపురాతన మహిమాన్వితమైన శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం నందు కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సోమ వారం ఉదయం చంద్రమౌళీశ్వరస్వామి ,కామా క్షి అమ్మవారికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమా లలతో అలంకరణ చేసి పూజలు నిర్వహిం చారు. ఈ



సందర్భంగా పట్టణ,పరిసర గ్రామాల నుండి తెల్లవారుజామునే మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దేవస్థానం ఆవరణలో కార్తీక దీపాలు వెలిగించి స్వామి, అమ్మవార్లను దర్శిం చుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# తుఫాను ఎదుర్కొనేందుకు సర్వం సిద్ధం

కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు మొన్తా తుఫాను ఎదుర్కొనే ఏర్పాట్లు మండలంలో ఏదైనా పరిస్థితిని ఎదుర్కొనే దానికి సర్వం సిద్ధం చేసినట్లు మండల సైక్లోన్ స్పెషలాఫీసర్ ఆర్‌ఐఒ కే.ఆంజనేయులు సోమవారం స్థానిక తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మి, ఎంపీడీవో ఎస్.సత్యం, ఎస్ఐ జే.నాగరాజులతో కలిసి మండలంలో పర్యటించిన సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానంగా మండలంలో ఎక్కడైతే వాగుల ఉధృతి కనిపిస్తుందో ఆ ప్రాంతాలను ముందుగా పర్యటించి పులి వాగు నల్లవాగు మధవ వాగు ఈ మూడు వాగుల దగ్గర పూర్తిస్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేసి అక్కడికి ప్రజలు ఇష్టానుసారంగా వెళ్లకుండా అవగాహన కల్పించి కట్టుదిట్టమైన చర్యలను చేపట్టడం జరిగింది. అలాగే పులి వాగు సమీపంలో ఉన్న బాదినేని పల్లె గ్రామంలో సుమారు ఐదు గృహాలకు సంబంధించిన వ్యక్తుల గృహాలు నివాసానికి యోగ్యంగా లేక పడబాట్టైపోయి ఉండడంతో, అక్కడి నుండి వాళ్ళని సురక్షిత



ప్రాంతాలకు తరలించి చర్యలు చేపట్టడం జరిగింది. అక్కడే సమీపంలో ఉన్న సచివాలయాన్ని సందర్శించి మండల స్పెషల్ ఆఫీసర్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి విపత్కర పరిస్థితుల్లో సిబ్బంది అప్రమత్తంగా లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఒకవేళ ఎడతెరిపి లేకుండా వర్షం కురిసి ఎరువులు నిండి పొంగి పొరలే అవకాశం ఏదైనా ఉంటే అప్పటికప్పుడు చెరువు కట్టలను తాత్కాలిక మరమ్మతులు చేపట్టడానికి కావలసిన సామాగ్రిని, రెండు జెసిబిలను రాజుపాలెం వద్ద ఒకటి,కొమరోల్లో ఒకటి సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలియజేశారు. అలాగే 13 సచివాలయాలు 14 గ్రామపంచాయతీల పరిధిలో సిబ్బంది అంతా కూడా 24 గంటలు విధుల్లో ఉండేలా ఉత్తర్వులు జారీ చేసి, ప్రతి ఎనిమిది గంటలకు షిఫ్ట్ డ్యూటీలను ఏర్పాటు చేసి, సిబ్బంది మొత్తాన్ని అప్రమత్తం చేశామని, ప్రత్యేకంగా వైద్య సిబ్బందిని ప్రాథమి కంగా రోగులకు కావలసిన మందులతో సిద్ధంగా ఉండాల్సిందిగా ఆదేశాలిచ్చి అప్రమత్తంగా ఉంచామని తెలియజేశారు. ప్రతి సచివాలయం పరిధిలో కమాండ్ కంట్రోల్ రూమ్, మండల స్థాయిలో తాసిల్దార్ ఆఫీస్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ అన్నిటిని ఏర్పాటు చేసి, మండల స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మండల అధికారులు అంతా సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు, డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు, పిఆర్‌ఏ ఇ.వీరయ్య, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: మొంథా తుపాను ప్రభావం దృష్ట్యా, ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వాతావరణం సమాచారం మేరకు ఈ నెల 27నుండి 29 వరకు భారీ వర్షాలు కురిచే అవకాశముందన్నారు. భారీ వర్షాల కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా పట్టణ ప్రజలందరు జాగ్రత్త వహించి అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు వెళ్లాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలో ఏదైనా ఇబ్బంది జరిగినట్లయితే వెంటనే మా దృష్టికి తీసుకువస్తే అధికారులు దగ్గరకు తీసుకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. భారీ వర్షాలు కారణంగా మున్సిపల్ అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సమన్వయం చేసుకుంటూ సజావుగా ఉండి సహాయ చర్యలు చేపట్టాలని సూచించారు.

## ఎడతెరిపిలేని వానతో ఆందోళనలో రైతులు


త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం మండలంలో గత వారం రోజులుగా తుఫాను వాన ఎడతెరిపి లేకుండా కురవడంతో ఖరీఫ్ సీజన్లో సాగు చేసుకున్న వరి పంట పొట్ట దశలో ఉండగా ఈ వర్షం వల్ల ఆగుచుట్టు పురుగు ఇతర తెగుళ్ల ఆశించి వరి పైరు దెబ్బతిన్నదని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగర్ ఆయకట్టు కింద వేల రూపాయలు పెట్టుబడి పెట్టి నిరంతరం శ్రమించి ముఖ్యంగా తిండి గింజల కోసం సాగుచేసిన వరి పంట తెగుళ్ల బారిన పడి నష్టాల పాలవుతున్నామని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది కూడా పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో రైతులు కొనుగోలు చేసే క్రిమిసంహారక పురుగు మందులు పోషక విలువలు కలిగిన మందు కట్టలు పెట్రోల్ డీజిల్ లాంటి వాటిపై ధరలు తగ్గింపు లేక పోవడంతో రైతులు సాగుచేసిన మిరప వరి మొక్కజొన్న మినుము వంటిపైర్లు దెబ్బతిన్నాయని మండల రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రైతులకు అవసరమైన మందులను సబ్సిడీ రూపంలో ప్రభుత్వం అందజేస్తే రైతు కొంతవరకైనా కోలుకుంటాడని మండల రైతులు తమ గోడును సూర్యప్ర తినిధితో చెప్పుకున్నారు. ఈ విషయంలో వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంత నాయకులు త్రిపురాంతకం మండల ంలోని రైతుల సమస్యపై దృష్టి సారించి రైతుకు న్యాయం చేకూర్చాలని మండల ప్రజలు రైతాంగం రైతు కూలీలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## పురపాలక కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ ఏర్పాటు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పురపాలక సంఘం పరిధిలో మొంథా తుఫాను పై అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. తుఫాన్ ప్రభావం కారణంగా ఎటువంటి విపత్కర పరిస్థితుల నైనా ఎదుర్కొనేందుకు పురపాల సంఘ కార్యాలయంలో 9154387208 కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని కమిషనర్ ఇవి రమణబాబు తెలిపారు.

## పశువుల పట్ల జాగ్రత్త వహించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: మంథా తుఫాన్ తీవ్రత దృష్ట్యా పాడి రైతులు మరియు సన్న జీవాల (గొర్రెలు, మేకలు ) రైతులు పాడి పశువులు విషయం లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్. బెల్లంకొండ నాంచారయ్య తెలియచేసారు. సోమవారం విలేకరుల తో మాట్లాడుతూ రాబోవు 3 రోజులు లలో తీవ్ర తుఫాన్ ప్రభావం వలన పశువులు, గొర్రెలు మేకలు మేత కోసం ఇబ్బంది పడకుండా ఎండు గడ్డి, పచ్చి గడ్డి 3 రోజులకు సరిపడా ముందు గానే నిల్వ చేసుకోవాలని మేత తో పాటు పరిశుభ్రమైన త్రాగు నీరు కూడా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అలాగే రాత్రి సమయం లో గేదెలను చావిడి లో కట్టివేసేటపుడు తాళ్ల ను వదులుగా కట్టాలి, మెడకు బిగిసుకునే విధంగా లేకుండా ఏదయినా ఆపద వస్తే వెంటనే ఊడి వచ్చేలాగా కట్టటం చాలా అవసరం అన్నారు.అదేవిధంగా రేపల్లె మండలం లో ఒకటి, నిజాంపట్నం మండలం లో ఒకటి ఎమర్జెన్సీ అంబులెన్సు ను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు. దానిలో అవసరమైన మందులు అందుబాటులో వున్నాయి. అదేవిదంగా రేపల్లె హెడ్ క్వార్టర్ నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చెయ్యటం జరిగిందని పాడి రైతులకు ఎటువంటి ఇబ్బందులు వున్నా ఎమర్జెన్సీ వున్నా ఈ నెంబర్ లకు కాల్ చేయాలని తెలిపారు.పశు సంవర్ధక కంట్రోల్ రూమ్ ఫోన్ -8142818452, ఫోన్ -9515211574 .

## మొంథా తుఫానుపై అధికారులు అప్రమత్తం



టంగుటూరు, మేజర్‌న్యూస్: మొంథా తుఫానుపై ముందస్తు చర్యలో భాగంగా తీర ప్రాంత గ్రామాలలో అధికారులు అప్రమత్తమయ్యారు. మండలంలోని అనంతవరం, ఆలకూరపాడు గ్రామాలలో సోమవారం తుఫాను మండల ప్రత్యేక అధికారి యం.వెంకటేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మండల తహసిల్దార్ గుండ్ల తోటి ఆంజనేయులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి దేవసేన కుమారి తదితరుల అధికారులతో కలిసి అనంతవరం గ్రామంలోని యానాది సంఘాన్ని పరిశీలించి తుఫాను వస్తే ఎలాంటి చర్యలు తీసుకొని ప్రాణ ఆస్తి నష్టం కాపాడాలో అధికారులకు తగిన అవగాహన కల్పించారు. తుఫాను ముగిసే వరకు ప్రతిరోజు వారికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది యానాది సామాజిక వర్గానికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మాచర్ల, ఏపీఎంబొర్రా సుబ్బారావు, గ్రామ ఉపసర్పంచ్ కనుకుర్తి భాస్కర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని ఆలకూరపాడు గ్రామాన్ని తుఫాను మండల ప్రత్యేక అధికారి, డిపిఓ వెంకటేశ్వరరావు వెంకటేశ్వరరావు సందర్శించి అక్కడున్న యానాది సామాజిక వర్గాన్ని పలకరించి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా వారికి అవసరమైన భోజనం, మందులను సిద్ధం చేసి అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గుండ్ల తోటి ఆంజనేయులు, ఎంపీడీవో దేవసేనకుమారి, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు నార్ని మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## గుర్రపు డెక్క తొలగింపు

రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలో తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షం నీరు అధికమై లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా చూడాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో ఆయన సోదరులు అనగాని శివప్రసాద్ అధికారులతో కలిసి మురుగు కాలవలో పేరుకుపోయిన గుర్రపు డెక్కన్ వర్షం



సైతం లెక్కచేయకుండా తొలగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువలు గుర్రపు డెక్క పేరుకుపోవడంతో లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయని మంత్రి ఆదేశాలతో చర్యలు చేపట్టినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యకళాశాలలు ప్రైవేటీకరణపై వైసిపి నిరసన



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: పేద విద్యార్థులకు వైద్యవిద్యను అందించడానికి వైసిపి ప్రభుత్వం స్థాపించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ప్రజాఉద్యమం ద్వారా నిరసన తెలుపుతున్నట్లు మండల వైసిపి అధ్యక్షుడు పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి, వైసిపి బిసి జిల్లాఅధ్యక్షుడు మితికేల గురవయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి,పలువురు నాయకులు అన్నారు.వైసిపి అధిష్ఠానం అధినేత జగన్మోహనరెడ్డి పిలుపు మేరకు వైసిపి కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి దద్దాలనారాయణ సూచనలతో సోమవారం మండలంలోని బోయమడుగుల పంచాయితీలో కోటిసంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపినాయకులు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత వైసిపి ప్రభుత్వంలో పేదవిద్యార్థులకు వైద్యవిద్యను అందుబాటులో అందించడానికి రాష్ట్రంలో వైద్యకళాశాలలు మంజూరు చేయించి పనులు పూర్తిచేసి కొన్నికాలేజీల్లో వైద్యవిద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నట్లు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రైవేటీకరణకు ప్రయత్నిస్తుండటం మెడికల్ కాలేజీల ప్రైవేటుపరం ఆలోచన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకుని వైద్యవిద్యార్థులకు న్యాయం చేయాలని తెలిపి గ్రామస్థుల నుండి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమం లో పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి, మితికేల గుర వయ్య, దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ బొట్ల చిరంజీవి, భువనగిరి వెంకటయ్య, ఎంపిటిసిలు బి.తిరుపతిరెడ్డి, మన్నేపల్లి పెద్దన్న, యువనేత యం.ఆటేలయ్య, నాయకులు లక్ష్మిరెడ్డి, బాలయ్య, పలువురు అభిమానులు పాల్గొన్నారు.



## అన్నదాన సత్రానికి గ్రైండర్ బహుకరణ

అద్దంకి మేజర్‌న్యూస్: అద్దంకి మండలం సింగరకొండలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నందు అన్నదాన సత్రానికి గ్రైండర్ బహుకరణ కార్యక్రమం సోమవారం జరిగింది.అన్నదాన సత్రంలో పచ్చళ్లకు ,చట్నీలకి గ్రైండర్ అవసరమని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ తిమ్మ నాయుడుని కోరగా వసుంధర సిల్క్స్ అధినేత పబ్బిశెట్టి శేషారావు స్పందించి దేవస్థానానికి బహుకరించినారు. గ్రైండర్ ను పాలకమండలి చైర్మన్ చుండూరి మురళి సుధాకర్ రావు ద్వారా సోమవారం అందించారు. దాత శేషారావుని ఈ సందర్భంగా సత్కరించారు.

# సుడిగాలి పర్యటన చేసిన ఎంపిడివో నాగలక్ష్మి

నిజాంపట్నం , మేజర్ న్యూస్: మొంథా తుఫాన్ ప్రభావంతో నిజాంపట్నంలో సంబంధిత మండల స్థాయి ఆయా శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. తీవ్ర వాయుగుణంగా ఈనెల 28వ తేదీ ఉదయం లేక రాత్రి సమయంలో మచిలీపట్నం, కాకినాడ మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని అధికారులు తెలుపుతున్నారు. సముద్ర తీర ప్రాంతమైన నిజాంపట్నంలోని ప్రాణ, ఆస్తి, నష్టం జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. సోమవారం ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి మండలంలోని సుడిగాలి పర్యటన చేసి గ్రామాలను సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితులపై ఆరా తీశారు. అధికారులను అప్రమత్తం చేసి తీర ప్రాంత ప్రజలను సురక్షి ప్రదశాలకు తరలించాలని పంచాయతీ అధికారులను





సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్, త్రాగునీరు, పారిశుద్ధ్యం, సమస్యలు తలెత్తకుండా చూడాల న్నారు. అలాగే ఎంపీడీవో నాగలక్ష్మి, నిజాంపట్నం, ధర్వేష్ పాలెం లో ఉన్న ఎస్టీ కాలనీలను సందర్శించి వారికి మనోధర్యం ఇచ్చి తుఫాను ప్రభావం ఎక్కువై నప్పుడు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు. ఎస్టీలకు చిన్నచిన్న గుడిసెలు ఉన్నాయి కనుక ధర్వేజిపాలెం గ్రామంలో ఉన్న స్కూల్ భవనాన్ని పునారాస కేంద్రంగా ఇచ్చారు. మరియు అందులో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి ఎస్టి కుటు ంబాలకు ఆహా రాన్ని వండించి పంపిణీ చేశారు. అయితే నిజాంప ట్నంలో సోమవారం కారుమబ్బు లతో కూడిన వాతావరణం చిన్నపాటి వర్షం పడింది నిజాంపట్నం హార్బర్లో మూడవ ప్రమాద హెచ్చరిక ఎగరవేసినట్లు పోర్టు కన్జర్వేటర్ వెంకట నరసింహమూర్తి తెలిపారు.



## విస్తృతంగా పర్యటిస్తున్న కమిషనర్

బాపట్ల, మేజర్‌న్యూస్: తుఫాన్ ప్రభావంతో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి సోమవారం పలు కాలనీలో పర్యటించారు.లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల వివరాలు తెలుసుకుంటున్న మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తుఫాన్ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మొంథా తుఫానుతో అప్రమతంగా ఉండాలి



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: ఈ నెల 28, 29 తేదీలలో మొంథా తుఫాను హనుమంతునిపాడు మండలంలో ప్రభావం చూపిస్తుందని ప్రత్యేక అధికారి కె.గౌస్ బాషా అన్నారు. ఈ సందర్భంగా హనుమంతునిపాడు మండలంలోని రియాబిటేషన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి కె.గౌస్ బాషా, తహసిల్దారు ఎస్‌కే నాగుల మీరా, ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు మాట్లాడుతూ వాతావరణం సమాచారం మేరకు ఈ నెల 27నుండి 29 వరకు భారీ వర్షాలు కురిచే అవకాశముం దన్నా రు. భారీ వర్షాలు కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా పట్టణ ప్రజలందరు జాగ్రత్త వహించి అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు వెళ్లాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఏదైనా ఇబ్బంది జరిగినట్లయితే వెంటనే మా దృష్టికి తీసుకువస్తే అధికారులు దగ్గరకు తీసుకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్థామన్నారు. భారీ వర్షాలు కారణంగా అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సమన్వయం చేసుకుంటూ సజావుగా ఉండి సహాయ చర్యలు తీసుకోవాలని అదేశించారు. పట్టణంలో వాగులు, కాలువలు, చప్టాలు, ఉప్పొంగి ప్రవహించే సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.



## సహాయక చర్యలలో మున్సిపల్ చైర్మన్

చీరాల మేజర్ న్యూస్ చీరాల నియోజగవర్గం శాసన సభ్యులు మద్దులూరి మాల కొండయ్య ఆదేశాను సారం చీరాల మున్సిపాలిటీ పరిధిలోని మంతా తుఫాన్ ముందస్తు సహాయక చర్యలలో భాగంగా 31 వ వార్డ్ రోశయ్య కాలనీ, 27వ వార్డు బలహీన వర్గాల కాలనీ , 22, 23 వార్డుల్లో సంగం మరియు అన్స్ స్కూల్ లో ఏర్పాటు చేసిన రిహబిలిటేషన్ సెంటర్స్ ని మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు పర్యవేక్షించారు. కార్యక్రమంలో 31 వ వార్డ్ కౌన్సిలర్ సల్లూరి సత్యానందం, మున్సిపల్ కమీషనర్ అబ్దుల్ రషీద్, రగునాధ్, రవి,శ్రీనివాస్ ,శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్,శానిటేషన్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, ప్రజల తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా మహాసభల లోగో ఆవిష్కరణ



దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో నవం బరు 8,9 తేదీలలో జరుగుతున్న సిఐటి యు ప్రకాశం జిల్లా 13వ మహాసభల లోగోని దరిశి తాహాశీల్దార్ మామిళ్ళపల్లి శ్రావణ్ కుమార్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సిఐటియు 1970 ఏర్పడి ఉద్యోగ,కార్మిక,స్కీం వర్కర్స్ తరుపున సిఐటియు కార్యక్రమాలు నిర్వహిస్తుందని అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, మున్సిఫల్, సివిల్ సప్లై ముఠా కార్మికుల వేతనాలు , పనిభద్రత అంశాలపై పనిచేయడం సిఐటియు చేస్తుందని , కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ , టైంస్కేల్ ఉద్యోగుల హక్కులు, మహిళా సమస్యలు గుర్తించి అధికారులు ప్రభుత్వం తో చర్చలు జరిపి పరిష్కారానికి కృషి చేస్తుందని దరిశిలో మొదటి సారిగా జరుగుతున్న ఈ మహాసభలను జయప్రధం కావాలని అకాంక్షించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.వి కొండారెడ్డి మాట్లాడుతూ దరిశి పి.జి.యన్ కళ్యాణమండపంలో ప్రతినిధుల సభకి జిల్లా అన్ని ప్రాంతాలకి , యూనియన్లుకి ప్రాతినిధ్యం వహిస్తూ 300 మంది హాజరౌతారని, నవంబరు 8వ తేదీ దరిశి పట్టణంలో ఉద్యోగ,కార్మిక ప్రజా ప్రదర్శన – బహిరంగ సభ జరుగుతుందని రాష్ట్ర , జిల్లా నాయకులు హాజరౌతున్నారని తెలిపారు. ఈ ఆవిష్కరణలో సిఐటియు దరిశి నియోజక వర్గ నాయకులు తాండవ రంగారావు, ఉప్పు నారాయణ, తోట తిరుపతిరావు, కె.వి పిచ్చయ్య, సి.హెచ్ ఆదినారాయణ, ఈమని నాగేశ్వరరావు, ఎల్ఐసి నాయకులు కాలేబాషా, ఆర్.రామ్ కోటిరెడ్డి పాల్గొన్నారు.



## అధికారులు చెప్పేవరకు పునరావస కేంద్రంలో ఉండాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: అధికారులు చెప్పేవరకు పునరావస కేంద్రంలోనే ఉండాలని తుఫాను జిల్లా ప్రత్యేక అధికారి వేణుగోపాల్ రెడ్డి పునరావస కేంద్రంలో ఉంటున్న వారికి సూచించారు. సోమవారం తుఫాను ప్రభావం అధికంగా ఉంటుందని రేపల్లె రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు అనంతరం పట్టణంలోని పునరావస కేంద్రాన్ని సందర్శించి ఆశ్రయం పొందుతున్న వారితో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని విధాల చేయూతను అందిస్తుందని ప్రతి ఒక్కరు తుఫాను ప్రభావం తగ్గే వరకు పునరావాస కేంద్రంలో ఉంటూ అధికారులకు సహకరించాలని కోరారు. ఇక్కడే అల్పాహారం ఆహారం వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటారని ఎలాంటి అపోహలు నమ్మకుండా ఆశ్రయం పొందాలని కోరారు. పారిశుద్ధ్య మెరుగుదలకు చర్యలు చేపట్టాలని నిత్యం బ్లీచింగ్ చల్లుతూ వైద్య సిబ్బంది కూడా ఇక్కడే ఉండాలని సూచించారు. పునరావాస కేంద్రంలోని అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి, తుఫాను ప్రభావం తగ్గించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ప్రతి అధికారి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా నిత్యం పరివేక్షించాలని ప్రత్యేక అధికారి కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి, తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోరుబోయిన నరసింహారావు పూజలు



పాములూరు, మేజర్‌న్యూస్: పవిత్ర కార్తీక సోమవారం సందర్భంగా మోపాడు గొంది మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోపాడు రిజర్వాయర్ సూపర్ వైస్ చైర్మన్ మోరుబోయిన నరసింహారావు, సుశీల దంపతులు భక్తిశ్రద్ధలతో స్వామి వారి అభిషేకంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. ఈ కార్యక్రమానికి మోపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, నాగమణి దంపతుల కుమారుడు యమ్.యమ్. కొండయ్య యాదవ్, రిజర్వాయర్ ఏడో టిసి నెంబర్ మోరుబోయిన అజింత మోహన్ రావు, కుమార్తె నాగచందన, మట్లే రత్తమ్మ, మట్లే రాహుల్ యాదవ్, మోరుబోయిన జై కిరణ్, ఆర్టీసీ మధు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యాన తోటల్లో జాగ్రత్తలు పాటించాలి

పాములూరు, మేజర్‌న్యూస్: అధిక వర్షాల నేపథ్యంలో ఉద్యాన పంటల్లో రైతులు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని ఉద్యానశాఖాధికారి కుసుమ సూచించారు. సోమవారం పీసీపల్లి మండలంలోని కోదండరామపురం గ్రామంలో బత్తాయి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బత్తాయి, నిమ్మతోటల్లో చెట్ల పాదుల్లో నిలిచి ఉన్న నీటిని వెంటనే తొలగించాలన్నారు. పాదుల వద్ద మట్టిని తేలికగా త్రవ్వి వేరు వ్యవస్థకు గాలివెంటడం అవసరం అన్నారు. తోటల చుట్టూ 3-4 అడుగుల లోతుతో కందకాలు త్రవ్వి నిలిచిన నీటిని బయటకు పంపాలన్నారు. వాలిపోయిన చెట్లను నిటారుగా నిలబెట్టి వేరు బయటకు కనిపిస్తే మట్టితో కప్పాలి అన్నారు. ముంపుకు గురైన తోటల్లో బంక తెగులు అధికంగా వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని దాన్ని నివారించేందుకు ఒక లీటరు నీటికి 1 శాతం బోర్డోమిశ్రమం లేదా 3 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ కలిపిన ద్రావణాన్ని చెట్లపై పిచికారి చేయాలని సూచించారు. వర్షాలు ఆగిన రెండు రోజుల తర్వాత పొటాషియం నైట్రేట్ లేదా 19-19-19 (ప్రతి లీటరుకి 10 గ్రాములతో పాటు కాల్షియం నైట్రేట్ 2.5 గ్రాములు, మెగ్నీషియం సల్ఫేట్ 2.5 గ్రా చొప్పున పిచికారి చేయాలన్నారు. రైతులు వర్షాల తర్వాత తోటల పరిశీలన తప్పనిసరిగా చేసి తగు సూచనలను పాటిస్తే పంటలు తెగుళ్ల నుంచి కాపాడబడతాయని తెలిపారు.

# తుఫాన్ సహాయక చర్యల్లో పాల్గొనేందుకు మాజీ సైనికులంతా సిద్ధం



బాపట్ల మేజర్ న్యూస్ మెంత తుఫాన్ ను ఎదుర్కొనుటకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సంతృప్తికరం అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి సహాయక చర్యలలో పాల్గొనుటకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాజీ సైనికులంతా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు తెలియజేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించటం, మత్స్యకారులకు వేటను నిషేధించి సహాయక చర్యలు అందించటం, విద్యార్థుల రక్షణ దృష్ట్యా పాఠశాలకు సెలవులు ప్రకటించటం, వైద్యాధికారులను, రెవిన్యూ అధికారులను, పోలీస్ అధికారులను, పంచాయతీ రోడ్లు, భవనాల శాఖ లకు సంబంధించిన అధికార యంత్రాంగాన్ని మెంత తుఫాన్ కోసం సిద్ధం చేసిన తీరు అద్భుతం అని కొనియాడారు. మెంత తుఫాన్ దృష్ట్యా రాష్ట్ర వ్యాప్త మాజీ సైనికులు, మాజీ సైనికుల కుటుంబ సభ్యులు అదేవిధంగా రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ సైనికుల రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు సూచించారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, జనరల్ సెక్రెటరీ షేక్ మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# విపత్కర పరిస్థితులపై పూర్తిస్థాయి సిద్ధత అవసరం



పామూరు, మేజర్‌న్యూస్: తుపాను ప్రభావం నేపథ్యంలో మండల పరిధిలో పరిస్థితులు తలెత్తే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖలు, అధికారులు పూర్తిస్థాయి సిద్ధత కలిగి ఉండాలని స్కిల్ డెవలప్మెంట్ జిల్లా అధికారి, మండల ప్రత్యేక అధికారి రవితేజ యాదవ్ ఆదేశించారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.రవితేజ యాదవ్ మాట్లాడుతూ ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తి_నవుడు వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని అధికారులు నాలుగు రోజులపాటు నిరంతరం కార్యాలయ పరిధిలో అందుబాటులో ఉండాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు ప్రజలతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ ప్రాంతీయ స్థాయిలో తక్షణ చర్యలు తీసుకునేలా ఉండాలని ఆయన సూచించారు. పట్టణంలోని అంకాలమ్మ వీధి ఎస్టీ కాలనీని సందర్శించిన జిల్లా అధికారి వర్షాల కారణంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను తక్షణమే సురక్షిత ప్రదేశాలకు తరలించి ప్రభుత్వ పాఠశాలల్లో వసతి కల్పించాలన్నారు.అలాగే బోదవాడ, కంబాలదిన్నె, సిద్దవరం, రేణిమడుగు ప్రాంతాలను పరిశీలించి ప్రస్తుత పరిస్థి తులను సమీక్షించారు. ప్రజలు వాగులు, వంకలు దాటకుండా జాగ్రత్త వహించా లన్నారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజల భద్రతకే ప్రాధాన్యత ఇవ్వాలని ఎటువంటి ప్రమాద పరిస్థితులు తలెత్తకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అధికారి రవితేజ యాదవ్ పేర్కొన్నారు. వాయు గుండం ప్రభావం సమయంలో ప్రజ లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆర్. వాసుదేవరావు, సీఐ ఎం. భీమా నాయక్, ఎస్సై టీ కిషోర్ బాబు, ఎంపీడీవో బ్రహ్మయ్య, ఆర్‌ఐ అజయ్ కుమార్, విద్యుత్ ఏఈ జిలాని, అధికారులు పాల్గొన్నారు.



## ఎలాంటి విపత్తునయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాం: ఆర్డీవో గ్లోరియా

బాపట్ల, మేజర్‌న్యూస్: తుఫాన్ కారణంగా అధికంగా వర్షాలు,గాలులు వీచే అవకాశం ఉన్న తరుణంలో సోమవారం ఎక్కడ ఇబ్బందులు లేకుండా ఆర్డీఓ గ్లోరియా, తహసిల్దార్ షలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు. పిపి యూనిట్ లలో మందులు అందుబాటులో ఉంచడంతో పాటు,వైద్యులు,సిబ్బంది అందుబాటులో ఉన్నారని ఆర్డీఓ గ్లోరియా అన్నారు. అధికంగా గాలులు వీచి రోడ్లపై చెట్లు పడిపోతే తక్షణమే చెట్లను తొలగించడానికి సిబ్బందిని సిద్ధం చేశామని, ఎక్కడ ఎటువంటి అపాయాలు, కలగకుండా సమస్యలు లేకుండా ప్రాణ,ఆస్తి నష్టం కలగకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సమాచారం అందించాలని సమస్యలు పరిష్కరించే విధంగా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని వివరించారు.

## భైరవకోనకు భక్తులు రాకుండా ఉండాలి: ఇఓ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన వర్షాలకు భైరవకోన జలపాతం ఉధృతంగా ప్రవహిస్తుండటం ప్రస్తుతం మొంథా తుఫాను ప్రభావం తీవ్రంగా ఉండటం వలన ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ముందు జాగ్రత్తగా భక్తులు పర్యాటకులు భైరవకోన రాకుండా ఉండాలని దేవస్థానం వారికి సహకరించాలని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఇఓ మాట్లాడుతూ జలపాతం వద్ద నీరు అధికంగా ప్రవహిస్తున్నట్లు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త లుగా భైరవకోనకు ఎవరూ రాకుండా దేవస్థానం సందర్శన జలపాతం వద్ద ఆంక్షలు విధించినట్లు భక్తులు పర్యాటకులు గమనించి దేవస్థానం, పోలీసు వారికి సహకరించగలరని కోరుతున్నట్లు ఇఓ వంశీకృష్ణారెడ్డి తెలిపారు.



## మణికేశ్వరంలో మొదటి కార్తీక సోమవారం పూజలు

అద్దంకి , మేజర్‌న్యూస్: అద్దంకి మండలం మణికేశ్వరంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో కార్తిక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం వేకువ జామునుంచే భక్తులు ఆలయానికి క్యూ కట్టారు. శివమాలధారులు,అయ్యప్ప స్వాములు, మహిళలు స్వామివారిని దర్శించు కుని విశేష పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామ టీడీపీ నేతలు కరిముల్లా, అంజయ్య, అశోక్, ఈవో వాసు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## మొంథా తుఫాన్‌పై రివ్యూ మీటింగ్

చీరాల మేజర్‌న్యూస్: చీరాల మున్సిపాలిటీ ఛైర్మన్ ఛాంబర్ లో మంతా తుఫాన్ సహాయక చర్యలు గురించి సెక్షన్ హెడ్స్ తో రివ్యూ మీటింగ్ మున్సిపల్ ఛైర్మన్ మిం చాల సాంబశివరావు ఏర్పాటు చేశారు. ఈ యొక్క రివ్యూ మీటింగ్ లో మున్సిపల్ కమీషనర్ అబ్దుల్ రషీద్ ,మేనేజర్, రవి, టీపీ శ్రీనివాసరావు ,శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్‌లో స్టూడెంట్ లైట్ కాన్ఫిడెన్స్‌పై అవగాహన



చీరాల, మేజర్‌న్యూస్: కొత్తపేట నారాయణ స్కూల్‌లో ఫస్ట్ క్లాస్,సెకండ్ క్లాస్ విద్యార్థుల కోసం స్టూడెంట్ లైట్ కాన్ఫిడెన్స్ ప్రోగ్రాం ను ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ నైపుణ్యాలు, మరియు సామూహిక చైతన్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని స్కూల్ ప్రిన్సిపాల్ నిరూపమ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించటం వలన చిన్న వయసులోనే విద్యార్థుల్లో ధైర్యం, స్పష్టత, ఆత్మనిబ్బరత పెంపొందిస్తే భవిష్యత్తులో వారు మంచి వ్యక్తిత్వంతో, సమాజానికి సేవచేసే పౌరులుగా ఎదుగుతారని తెలిపారు.తల్లి దండ్రులు కూడా వారి పిల్లలు ఏ విదంగా చదువుతున్నారు వారి కాన్ఫిడెన్స్ లెవల్స్ ఎలా ఉన్నాయి అని అర్థం అవుతుంది అన్నారు. ఈ విధానం ను నారాయణ విద్యా సంస్థలు గత ఏడాది నుండి అందుబాటులోకి తెచ్చింది అన్నారు. కార్యక్రమ ంలో విద్యార్థులు ప్రసంగాలు, పాటలు, నృత్యాలు, ఆటల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్య అంటే కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి కూడా మార్గం చూపే ప్రక్రియ అని పేర్కొన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీయడానికి, భయాన్ని దూరం చేయ డానికి ఇలాంటి ప్రోగ్రాంలు ఎంతో ఉపయుక్తమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.స్కూల్ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మెడికల్ కళాశాలల పిపిపి విధానాన్ని కలిసిగట్టుగా వ్యతిరేకిద్దాం

బాపట్ల మేజర్ న్యూస్ పట్టణంలోని సూర్యకాళి ఫంక్షన్ హాల్ నందు సోమవారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ ఆల్ పార్టీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో వైఎస్‌ఆర్పిపి మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ మెడికల్ కాలేజీ లను ప్రభుత్వమే నిర్వహించాలని, ప్రైవేటు వ్యక్తులకు మెడికల్ కాలేజీలు వెళితే పేదవాడు తీవ్ర నష్టాన్ని గురవుతాడని, కూటమి ప్రభుత్వం దీనినే ఆలోచించాలని కోరారు. ఆల్ పార్టీ సమావేశం నందు పాల్గొన్న అన్ని పార్టీల నాయకులు.

## తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో ఈ రాత్రికి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే అధికారులను సంప్రదించాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస వరప్రసాద్ కోరారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సిహెచ్ అశోక్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో ఎం.నాసర్ రెడ్డి, ఎస్ఐ వి.మహేష్, అధికారులు పాల్గొన్నారు.

## తుఫాను దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: మంథా తుఫాను ప్రభావం వల్ల ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు పడతా యని అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని తహసిల్దార్ సుశీల సోమవారం తెలి పారు.గ్రామంలోని ప్రజలతో ఆమె మాట్లాడుతూ మంగళ,బుధ వారాలు ప్రయాణాలు రద్దు చేసుకుని ఇంటి వద్దనే ఉండాలని ఆమె తెలియజేశారు. ప్రభుత్వ సూచనల మేరకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# గుడ్ ఈవెనింగ్ టు ఆల్ ఆఫ్ యు



ఒంగోలు రూరల్, మేజర్‌న్యూస్: మొంథా తుపాను ప్రభావం దృష్ట్యా ప్రజల భద్రత కోసం ఒంగోలు రూరల్ సర్కిల్ పోలీస్ యంత్రాంగం సిద్ధంలో ఉంది మొంథా తుఫాన్ ను ఎదుర్కొనేందుకు ప్రత్యేక పోలీసు బలగాలు ఏర్పాటు... బృందాలకు అవసరమైన అత్యవసర లైటింగ్ పరికరాలు, లైఫ్ జాకెట్లు, టార్చ్‌లైట్లు, తాళ్లు అందజేతలో మొంథా తుఫాను దృష్ట్యా ప్రజల భద్రత కోసం ఒంగోలు రూరల్ సర్కిల్ సిబ్బంది అప్రమత్తంగా ఉందని, ఈ సందర్భంగా దర్శి డి.యస్.పి., బి. లక్ష్మీ నారాయణ, ఒంగోలు రూరల్ సీఐ ఎన్ . శ్రీకాంత్ బాబు కనపర్తి, దాని పరిసర ప్రాంతాలను చిన్నమూగారిపట్నపు పాలెం , యమ్. ఎస్ . పట్టాపుపాలెం, కుక్కలు వారి పాలెం, పల్లెపాలెం, వినోద్ రాయిని పాలెం, తోపుపాలెం తదితర ప్రాంతాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. అదేవిధంగా అక్కడ ఉన్నటువంటి ప్రజలను అప్రమత్తం చేసినారు. పోలీస్ సిబ్బందిని కనపర్తి దాని పరిసర గ్రామాలైన చిన్నం గారి పట్టపాలెం, మేకల సోమయ్య పట్టపు పాలెం లలో నియమించడం అయినది. సముద్రపు పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి డ్రోన్ కెమెరా సహాయంతో సిబ్బందిని నియమించారు, దానిని జిల్లా హెడ్ క్వార్టర్స్ కి అనుసంధానం చేయడమైనది. దీని ద్వారా సముద్ర స్థితి గతులను తెలుసుకోవడానికి ఆస్కారం కలుగుతున్నది. అదేవిధంగా నాగులుప్పలపాడు మండలంలోని కొత్తకోట వాగు వద్ద, చదలవాడ చెరువు వద్ద పోలీస్ సిబ్బంది నియమించి ప్రజా రవాణాను, నీటి ప్రవాహమును ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ భద్రత కల్పించడం అయినది. ఈ సందర్భంగా డీఎస్పీ దర్శి గారు మరియు ఒంగోలు రూరల్ సీఐ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తుఫాను దృష్ట్యా ముందస్తు చర్యలు చేపట్టగా, జిల్లా పోలీస్ శాఖ కూడా పూర్తి సన్నద్ధతలో ఉందని తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. జిల్లాలో తుఫాను ప్రభావం ఎక్కువగా ఉండే గ్రామాలను గుర్తించామని, అక్కడ స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని తెలిపారు. తుఫాను సమయంలో చెట్లు విరిగిపోవటం, నీరు నిల్వలు ఏర్పడే ప్రాంతాల్లో చర్యలు తీసుకునేందుకు జెసిబిలు, ట్రాక్టర్లు, క్రేన్లు, దోజర్లు, రోపులు, కట్టర్లు, అలాగే రోప్స్, డ్రాగన్ లైట్స్ వంటి అత్యవసర పరికరాలు సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకూడదని సూచించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీసులకు, డయల్ 112, పోలీస్ వాట్సప్ నెంబర్ 9121102130, 9121102133, 9121102234 సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సీఐ ఎన్ .శ్రీకాంత్ బాబు, నాగులప్పలపాడు ఎస్ఐ షేక్ రజాక్ సుల్తానా పాల్గొన్నారు మరియు సిబ్బంది ఉన్నారు.



## తీరంలో ప్రత్యేక పోలీసులు బలగాలు

నాగులప్పలపాడు, మేజర్‌న్యూస్ : మొంథా తుఫాను దృష్ట్యా ప్రజల భద్రత కోసం ఒంగోలు రూరల్ సర్కిల్ సిబ్బంది అప్రమత్తంగా ఉందని దర్శి డియస్‌పి బి. లక్ష్మి నారాయణ, ఒంగోలు రూరల్ సీఐ ఎన్. శ్రీకాంత్ బాబు తెలిపారు. కనపర్తి, దాని పరిసర ప్రాంతాలను చిన్నంగారిపట్టాపుపాలెం, యమ్.ఎస్. పట్టాపుపాలెం, కుక్కలువారిపాలెం, పల్లెపాలెం, వినోదరాయిని పాలెం, తోపుపాలెం తదితర ప్రాంతాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. అక్కడ ఉన్న ప్రజలను అప్రమత్తం చేశారు. సముద్రపు పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి డ్రోన్ కెమెరా సహాయంతో సిబ్బందిని నియమించారు. దానిని జిల్లా హెడ్ క్వార్టర్స్‌కి అనుసంధానం చేసి దీని ద్వారా సముద్ర స్థితి గతులను తెలుసుకోవడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. అదేవిధంగా మండలంలోని కొత్తకోట వాగు వద్ద, చదలవాడ చెరువు వద్ద పోలీస్ సిబ్బంది నియమించి ప్రజా రవాణాను, నీటి ప్రవాహమును ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ భద్రత ఏర్పాట్లు చేశారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీసులకు, డయల్ 112, పోలీస్ వాట్సప్ నెంబర్ 9121102130, 9121102133, 9121102234 సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సీఐ ఎన్ .శ్రీకాంత్ బాబు, నాగులప్పలపాడు ఎస్.ఐ షేక్ రజియా సుల్తానా, సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన టీడీపి నేతలు



కనిగిరి, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలమేరకు కనిగిరి మున్సిపాలిటీ 7వ వార్డు కొత్తూరు, పాతూరు 10వ వార్డులో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనులను పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ బృందం పరిశీలించింది. కాలువలు పూడికతో నిండిపోయి ఉన్న ప్రదేశాలు గుర్తించి మునిసిపల్ అధికారులతో మాట్లాడి సిబ్బందిచే గ్యాంగ్ వర్క్ చేపట్టారు. ఈ సందర్భంగా షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ తుపాన్ ప్రభావితం అవుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఎప్పటికప్పుడు ప్రభుత్వం అందిస్తున్న సూచనలు పాటిస్తూ అవసరం అయితే అధికారులకు సమాచారం అందించాలని ఆ ప్రాంత ప్రజలకు సూచించారు. అలాగే పరిసరాలు పరిశు భ్రంగా ఉండేలా చూసుకోవాలని సైడ్ కాలువలో ఎటువంటి చెత్త వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజలకు తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి అందరు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ రసూల్, తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి, 7, 10వ వార్డు అధ్యక్షులు పిల్లి కిరణ్, షేక్ మిన్ను, ఉండేలా శ్రీను, 5వ వార్డు అధ్యక్షులు రామ సుబ్బారెడ్డి, నాగ పాతూరు, అచ్చాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మాలల అన్నదాన సత్ర భవన నిర్మాణానికి రూ.8లక్షలు విరాళం



ఒంగోలు, మేజర్ న్యూస్: తాళ్లూరు మండలం, తూర్పు గంగవరం గ్రామం, సోమవరప్పాడు వద్ద గల శ్రీ గుంటి గంగమ్మ తల్లి దేవస్థానం సమీపంలో మాల కుల పెద్దల ఆధ్వర్యంలో జరుగుతున్న 'జై భీమ్ అంబేద్కర్ మాలల అన్నదాన సత్రం భవన నిర్మాణానికి, ప్రకాశం జిల్లా, కొత్తపట్నం మండలం, ఈతముక్కల గ్రామ వాసి బత్తుల ఐ బాబుని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య ఆధ్వర్యంలో గౌరవ సలహాదారు వేమా శ్రీనివాసరావు, అధ్యక్షులు కూడల ఎల్లమంద, కమిటీ ప్రధాన కార్యదర్శి పులి వికాస్, కమిటీ సభ్యులు రమణయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు ఈతముక్కల వారి స్వగృహం నందు కలిసి అన్నదాన సత్రం నిర్మాణం కొరకు తమ వంతు కృషి కోరారు. వారి కుటుంబ సభ్యులు శ్రీగుంటి గంగమ్మ తల్లి దేవస్థానములో పూజలు నిర్వహించుకుని ఆశీర్వచనాలు తీసుకొని సత్రం వద్దకు వచ్చి 8,00,000 లక్షల రూపాయల చెక్కును సత్రం కమిటీ సభ్యులకు మాల కులంలో చిరస్థాయిగా నిలబడేందుకు విరాళంగా అందజేశారు.

# వాడరేవు తీరప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే కొండయ్య

### పునరావాస కేంద్రాలను పరిశీలించి మౌలిక వసతులపై ఆరా – సహాయక చర్యలపై అధికారులకు సూచనలు

### వాడరేవు, రామాపురం, కటారిపాలెం ప్రాంతాల్లో భద్రతా చర్యల పరిశీలన

### భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేసిన డీఎస్పీ మోయిన్

సూర్య ప్రతినిధి బాపట్ల :మెంథా తుఫాన్ పరిస్థితుల నేపథ్యంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా సమర్థవంతంగా ఎదుర్కోవడా నికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య తెలిపారు. తీర ప్రాంత మత్స్యకారులు, లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎటువంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం ఎమ్మెల్యే కొండయ్య వాడరేవు, రామాపురం, కటారిపాలెం తదితర తీరప్రాంత గ్రామాలతో పాటు పలు లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల ఎవరూ ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకున్నదన్నారు. తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు ప్రత్యేక పోలీసు బలగాలను బృందాలుగా పంపించడంతో పాటు అవసరమైన పరికరాలు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత



ప్రాంతాలకు తరలించేందుకు 34 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కేంద్రాల్లో నిత్యావసర సరుకులు, భోజన వసతులు అందు బాటులో ఉన్నాయని, ప్రజలు ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. డీజిల్, పెట్రోల్ నిల్వలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకున్నా మని, ప్రతి మూడు గంటలకు ఒకసారి వాతావరణ పరిస్థితులను గ్రామస్థులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. మత్స్య కారులు వేటకు వెళ్లరాదని, పర్యాటకులు తాత్కా లికంగా సముద్రతీరాలకు రాకూడదని సూచిం చారు. ప్రజలందరూ ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తరువాత ఎమ్మెల్యే వాడరేవు గ్రామంలోని పునరావాస కేంద్రాలను సందర్శించి మత్స్యకారులతో, ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో తీరప్రాంతంలోని లోతట్టు మత్స్యకారు లకు రూరల్ సిఐ శేషగిరిరావు ఎస్సై జనార్ధన్ సరుకులను పంపిణీ చేశారు. డిఎస్పీ మోయిన్ తీర ప్రాంతంలోని భద్రతా సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ఆయా సహాయక చర్యల్లో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, తాసిల్దార్ గోపికృష్ణ, ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్ధన్, రెవెన్యూ అధికారులు, ఎస్సై చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ముంథా తుఫాన్ నేపథ్యంలో స్పెషల్ ఆఫీసర్‌గా శ్రీనివాస వరప్రసాద్

**– అన్ని శాఖల అధికారులతో**
**సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం**

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: తుఫాను నేపథ్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు మంతా తుఫాను మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస వరప్రసాద్ ఆధ్వర్యంలో అన్ని శాఖల మండలస్థాయి అధికారులతో, సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి మంతా తుఫాను నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు తుఫాను ముందు, తర్వాత నిర్వహించవలసిన విధుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవలెనని అలాంటి సంఘటనలు జరిగితే వెంటనేఅధికారులకు సమాచారం ఇవ్వవలెను. పంచాయితీ కార్యదర్శులు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించవలెనని సూచనలు జారీచేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎం.నాసర్ రెడ్డి మాట్లాడుతూ సిబ్బందికి అందరికీ సెలవులు రద్దు చేయబడినవనీ అందరూ వారి కార్యాలయ కేంద్రాల్లో అందుబాటులో ఉండి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి గ్రామ సచివాలయం నందు విధిగా జనరేటర్ ఏర్పాటు చేయవలెనని నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. మండల తాసిల్దార్ సిహెచ్ అశోక్



కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడా అవాంఛనీ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలను సందర్శించి అక్కడ ఉన్నటువంటి లోతట్టు ప్రాంత ప్రజలకు అవసరం మేరకు పునరావాస కేంద్రాలను ముందస్తుగా గుర్తించి అందుకు తగిన ఏర్పాట్లు చేయవలెనని మండల తాసిల్దార్ ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో అందరూ మండల స్థాయి అధికారులు హౌసింగ్ డిఇ సురేష్ బాబు, ఎంఈఓ బి.మస్తాన్ నాయక్, ఏవో జవహర్ నాయక్, ఎస్సై వి.మహేష్, ఇన్చార్జి ఆర్ఐ వెలుగోండ్ల నాగేశ్వర రావు,మండల వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, గ్రామనాయకులు పాల్గొన్నారు.

# ఎంటర్‌ప్రెన్యూర్ షిప్‌పై క్విస్ కళాశాలలో వర్క్ షాప్






ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల నైపుణ్యాభి వృద్ధికి వీలుగా పలు కార్యక్రమాలను నిర్వహిం చారు. విద్యార్థుల్లో ఎంటర్ ప్రెన్యూర్ షిప్ పై ఆసక్తి కలిగేలా, వాళ్లు ఎంటర్ ప్రెన్యూర్ లుగా ఎదిగేందుకు దోహదపడేందుకు వీలుగా వర్క్ షాప్ నిర్వహించారు. దాంతో పాటుగా ఐఈఈఈ స్టూడెంట్ సెల్ ఆధ్వర్యంలో స్పార్క్ 2025 నేషనల్ లెవెల్ స్టూడెంట్ సింపోజియం నిర్వహించారు. వివిధ అంశాల్లో రిసెర్చ్ చేసిన విద్యార్థులు పేపర్స్‌ని ప్రజంట్ చేశారు. క్విస్ కళాశాలలోని ఈ సెల్ విభాగం ఆధ్వర్యంలో ఎంటర్ ప్రెన్యూర్ షిప్ పై ప్రత్యేక వర్క్ షాప్ నిర్వహించారు. ఐఐటీ బాంబేలోని ఈసెల్, క్విస్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి యువ పారిశ్రామిక వేత్త, ఫౌండర్ అండ్ సీఈవో ప్రగడ సాత్విక్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు ఎంటర్ ప్రెన్యూర్ షిప్ పై ప్రత్యేక శిక్షణ అంది ంచారు. విద్యార్థులకు ఉన్న బిజినెస్ ఆలోచనలను, వాటిని ఎలా ఆచరణలోకి తీసుకురావాలి అనే అంశాల గురించి వివరించారు. విద్యార్థులు కేవలం ఉద్యోగాలు మాత్రమే కాకుండా, ఎంటర్ ప్రెన్యూర్లు గా ఎదగాలని క్విస్ కళాశాలలో ప్రత్యేకంగా శిక్షణ అందిస్తున్నామని, వ్యాపారస్థులుగా ఎదగాలనే విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఏఐఎమ్ ఎల్ హెచ్ వోడీ డాక్టర్ లక్ష్మీ వరప్రసాద్, ఇన్నోవేషన్ సెల్ హెడ్ డాక్టర్ ధరణి, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ డవలప్ మెంట్ హెడ్ నరసింహారావు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఈసెల్ ప్రెసిడెంట్స్, కో – ఆర్డినేటర్స్ పర్యవేక్షించారు. క్విస్ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగిన ఐఈఈఈ స్టూడెంట్ వింగ్ ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ లెవెల్ స్టూడెంట్ సింపోజియంలో వివిధ కళాశాలలు, యూని వర్సిటీలకు చెందిన విద్యార్థులు తమ పేపర్లను ప్రజంట్ చేశారు. కార్యక్రమం అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.